
నవతెలంగాణ
వరంగల్-ములుగు
గురువారం అక్టోబర్17, 2024
1



గంగా కాదు..గరళం

తాగునీటి బావిలో పేరుకుపోయిన చెత్తా చెదారం

కలుషిత నీరే సరఫరా

పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట గ్రామ శివారులోని కొసవాడ పాత పోచమ్మ గుడి ఆవరణలో ఉన్న గ్రామపంచాయతీ తాగునీటి బావిలో చెత్తా, చెదారం పేరుకుపోయింది. తాగునీళ్ల కూడా పాకురు పట్టి కలుషితమని అవుతున్నాయి. దీంతో నల్లాల ద్వారా ప్రతిరోజు వదులుతున్న నీళ్ల రంగు మారి అపరిశుభ్రంగా ఉంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కలుషితమైన నీటిని వినియోగించడం వల్ల రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. తాగునీళ్ల కూడా మూడు రోజులకు ఒకసారి సరఫరా అవుతున్నాయని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు వెంటనే మంచినీటి బావిలో పేరుకుపోయిన చెత్తా, చెదారం, పాకురును తొలగించి స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి రోజు నల్లాల ద్వారా సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

20క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

8ఎక్సెల్ ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం విక్రయాలపై నెక్కొండ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి బియ్యం, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మహేందర్ తెలిపిన ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు అప్పలరావుపేట గ్రామంలోని గోనే ఆనందం రైస్‌మిల్లు దగ్గర పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సమయంలో గోనే ఆనందం వద్దకి రామన్నకుంటకు చెందిన పలువురు వ్యక్తులు అక్రమంగా రేషన్ బియ్యం ద్విచక్ర వాహనాలపై తీసుకువచ్చి విక్రయిస్తుండగా పట్టుకున్నమన్నారు. మిల్లు యజమానికి అమ్ముతున్న 20క్వింటాళ్ల బియ్యం, 8టీవీఎస్ మోటార్ సైకిళ్లను స్వాధీన పరుచుకున్నామన్నారు. రామన్నకుంటతండాకు చెందినా గోనే ఆనందం, గుగులోతు రవి, బానోతు నెహ్రూ, బానోతు విజయ్, బానోతు తిరుపతి, బానోతు సురేష్, గుగులో గణేష్, గుగులోతు శ్రీను, గుగులోతు వెంకన్న లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.



అనారోగ్యంతో బాలింత మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కరిస్మా (24)అనే బాలింత తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన షేక్ అస్లాంకు దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన కరిస్మాతో వివాహమై ఇద్దరు పిల్లలు కలిగారు. అస్లాం భవన నిర్మాణ రంగంలో మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో నెల రోజుల క్రితం కరిస్మా మూడో బిడ్డకు జన్మనిచ్చారు. అప్పటి నుండి కరిష్మా తరచూ అనారోగ్య బారిన పడుతున్నారు. రెండ్రోజుల క్రితం తీవ్ర అస్వస్థకు గురైన కరిష్మను భర్త అస్లాం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ కరిష్మా మంగళవారం సాయంత్రం మరణించారు. కరిష్మా మరణం విషయం తెలిసిన కాలనీవాసులు, బుధవారం కరిష్మా మృతదేహాన్ని, ముగ్గురు చిన్న పిల్లలను చూసి విలపించారు. కరిష్మా కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సీనియర్ నాయకులు అడుప మహేష్, ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ స్థానిక నాయకులు కొత్తపల్లి యాదగిరి, చెరుకు హరిబాబు, కస్తూరి భరత్ ఉన్నారు.



ఎస్సై 'శ్రీరాముల' జ్ఞాపకార్థం టీ షర్ట్‌ల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ జ్ఞాపకార్థకంగా అతని కుటుంబ సభ్యులు శ్రీరాముల రామస్వామి, శ్రీరాముల రాములు చెన్నారావుపేట డప్పు కళాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. అతని జ్ఞాపకార్థకంగా డప్పు కళాకారులకు టీ షర్టులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి శ్రీనివాస్, నారక్కపేట గ్రామానికి చెందిన మేకల రాజు, చెన్నారావుపేట డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మేకల రాజు, ఉపాధ్యక్షులు మేకల కృష్ణ, కార్యదర్శి సుంకరి రాజు, సభ్యులు హరీష్, కోర్నెలు, శ్రీకాంత్, శ్రీధర్, మేకల దయాకర్, సతీష్, మహేష్, రాకేష్, కవి గాయకులు బరిగల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-గీసుకొండ

నేరాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొని శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గీసుకొండ సీఐ మహేందర్ రౌడీషీటర్లను హెచ్చరించారు. బుధవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీట్లను పిలిపించుకొని కౌన్సెలింగ్ ఇచ్చి మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీ షీటర్ తొలగిస్తామని వారికి హితబోధ చేశారు. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల సహకరించాలన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో గల ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని కోరారు. ఒకవేళ విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకొని వారిపై రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుదర్శన్ పాల్గొన్నారు.



యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరం గల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువ జన సంఘంలోని సభ్యుల వయసు 18ఏళ్ల నుండి 29ఏళ్ల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోక పోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అనగా అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించాలని పేర్కొన్నారు.

ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు దొమ్మటి అనిత

నవతెలంగాణ-నెక్కొండ



నల్గొండలో జరిగిన ఖేలో ఇండియా సబ్ జూనియర్స్, జూనియర్ జాతీయస్థాయి ఖోఖో ఖేలో ఇండియా లిగ్ 2004 ఎంపిక పోటీలలో నెక్కొండ మండలం సూరిపల్లి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న దొమ్మటి అనిత అత్యుత్తమ ప్రతిభా కనబర్చి జాతీయస్థాయి ఖోఖో లిగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 18జరిగే పోటీల్లో విద్యార్థి అనిత పాల్గొన్నట్లు పీడీ సుజాత తెలిపారు. అనిత జాతీయ స్థాయికి ఎంపికై శిక్షణ ఇచ్చిన కోచ్ కోట రాంబాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ అభినందించారు. జాతీయస్థాయి లీగ్ పోటీలకు ఎంపికైన అనితను సూరిపల్లి మాజీ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, మాజీ ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రజియా, ఉపాధ్యాయులు కిషన్‌రావు శ్రీనివాస్, జోగయ్య, కుమారస్వామి, ప్రభాకర్, నాగేశ్వర్, శ్రీనివాస్ , పండరీబాయి జ్యోతి, రవి అభినందించారు. సబ్ జూనియర్స్ విభాగంలో ఖేలో ఇండియా ఖో ఖో లిగ్ 2004 పోటీలకు ముడు జానకి ఎంపికైనట్లు హెచ్ఎం తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థి, యువజన సమైక్య సంఘాల జిల్లా నాయకులు దిడ్డి పార్థసారథి విద్యార్థి బొట్ల నరేష్, గడ్డమీద బాలకష్ణ, చింతం సిద్దు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పడుతుందని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు భవనాల అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రైయివేటు విద్యా సంస్థలు మూసి వేసే పరిస్థితికి వచ్చాయన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్లపై చదువులకు వెళ్లడానికి సర్టిఫికెట్లు జారీ చేయడంలో యాజమాన్యాలు నిరాకరిస్తున్నారని తెలిపారు. ఫీజు చెల్లించ లేని పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియాంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌ను విడుదల చేయాలని లేకపోతే ఆందోళన చేపట్టాల్సి



వస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు చేసి పరిష్కరించాలన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజేష్, స్టాలిన్, ఇబ్రహీం, అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.

వరంగల్ : ప్రైవేట్ డిగ్రీ, పి.జి. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉర్సు గుట్ట స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్ ,యార ప్రశాంత్ హాజరై అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో గత 6ఏండ్లుగా 8వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్, శీనివాస్, కృష్ణ, పాల్గొన్నారు.

కాశిబుగ్గ : మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో జరిగిన సమా వేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఏఐఎస్బి జిల్లా కోకన్వీనర్ పెద్యాల సతీష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎండీ సుల్తానా మాట్లాడారు. గత ప్రభుత్వాల మాదిరిగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందని మండిపడ్డారు. ప్రైవేట్ కళాశాలల అసోసి యేషన్ ఇచ్చిన బంద్ వల్ల పేద విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలన్నారు.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా



కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. వెంకటాపూర్, మంగపేట మండలాల్లోని లాండ్ కేసులను ఎంక్వైరీ చేయాలని తహసిల్దార్‌లు ఆదేశించారు. ఎస్, ఎస్టి విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ నూతన సభ్యులను నియ మించినారు. ఈ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని డిఎస్సిడిఓను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దష్టికి తేవాలని అన్నారు. ఎస్సి ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. డిఎస్పిడిసిఆర్బీ రాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరఫున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జి, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, డీఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డీపీఓ సురేష్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కాని రాంబాబు, ముర్కుట్ల నరేంద్ర, చింతా కృష్ణ, బానోత్ రామునాయక్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వార్డు ఆఫీసర్లతో ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్‌లకు చెందిన వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిష్పక్షపాతంగా పారదర్శకంగా పరిశీలన జరపాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 12బందాలచే కొనసాగుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగ నందున,



ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడానికి వార్డు అధికా రులను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందన్నారు. గ్రేటర్ నగర పరిధిలో సుమారు 80వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలన జరపాల్సి ఉందని, ఇందుకోసం ఒక్కో వార్డు అధికారి సుమారు 1400 దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని, పరిశీలన వేగవంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించుటకు పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు అధికారులకు సహకరించి పరిశీలన సందర్భంలో సూచించిన ధవపత్రాలను అందజేయాలని మేయర్ తెలిపారు. అంతకు ముందు బల్దియా కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వార్డు అధికారులకు దరఖాస్తుల పరిశీలన విధానాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు దృశ్య మాధ్యమం ద్వారా సంపూర్ణంగా వివరించి వార్డ్ ఆఫీసర్లు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీపీఎస్ లు ఏర్షాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అనస్తీసియా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ సిహెచ్ మురళి ఆధ్వర్యంలో ప్రపంచ అనస్తీషియా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజిఎం పర్యవేక్షకులు డాక్టర్ సిహెచ్ మురళి మాట్లాడుతూ ప్రపంచ అనస్తీషియా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 16న నిర్వహిస్తున్నామని అన్నారు. తొలిసారిగా అనస్తీషియా (మత్తుమందు) ఇచ్చి శస్త్రచికిత్స చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్స వాన్ని జరుపుకుంటు న్నామని తెలిపారు. పూర్వ కాలంలో శస్త్ర చికిత్స చేయించుకునే రోగికి చాలా నొప్పి ఉండేదని, వైద్యులు, నర్సులు కాకుండా వేరే పదిమంది మనుషులు గట్టిగా పట్టుకుంటే శస్త్ర చికిత్స చేసే వారని చెప్పారు. 1846, అక్టోబరు 16న అమెరికాలోని మసాచుసెట్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో విలియమ్స్ థామస్ గ్రీన్ మార్టన్ అనే వైద్యుడు, దంత వైద్యుడు జాన్‌కొలిన్స్‌తో కలిసి గిల్బర్ట్ అంబార్టు గొంతుకు శస్త్రచికిత్స చేసేందుకు తొలిసారిగా ఈథర్ మత్తుమందు ఇచ్చి శస్త్రచికిత్స చేశారు. అనస్తీషియాతో ఉన్న వ్యక్తి



అనస్తీషియా వ్యక్తులకు జరిపే వివిధ శస్త్రచికిత్సల సమయంలో బాధ, నొప్పిని రోగ బాధితులకు ఎలాంటి నొప్పి లేకుండా ఉండటానికి మత్తుమందులు ప్రక్రియ (శస్త్రచికిత్స) జరిగిన ప్రదేశంలో రోగుల నరాల నుండి మెదడులోని కేంద్రాలకు ఇంద్రియ సంకేతాలను తాత్కాలికంగా నిరోధిస్తాయని అన్నారు. రోగులకు శస్త్రచికిత్స జరిగే సమయంలో మత్తు మందులు శరీరంలోని కొన్ని భాగాలను తిమ్మిరిగా ప్రభావం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఇబ్బంది పాల్గొన్నారు.

ప్రతి జీపీకి స్వర్గరథ వాహనం ఏర్పాటు చేయాలి

కలెక్టర్ కార్యాలయంలో

సీపీఐ(ఎం) వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో స్వర్గ రథం వాహనాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవి గౌడ్, గుట్టమీద ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మృతిచెందిన మృతదేహాలను స్మశాన వాటికలకు, ఇతర ప్రాంతాలకు తీసుకొని పోవుటకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రతి జీపీకి స్వర్గ రథ వాహనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈమేరకు పంచాయతీరాజ్, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేశారు.



ఉచితంగా చేప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రభుత్వం గిరిజన మత్స్యకారులకు ఆర్థిక చేతనందిస్తుందని ఐటీడీఏ పెసా కమిటీ జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, జిల్లా గిరిజన మత్స్య సంఘాల అధ్యక్షులు సిద్ధ బోయిన సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని 96 చెరువులకు 6లక్షల3240చేప పిల్లలు 11 గిరిజన మత్స్య సంఘాలకు, రవ్వ, బొచ్చ, బంగారు తీగ అనే మూడు రకాల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో సుమన వాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఉపయోగించుకొని గిరిజనులు ఆర్థికంగా బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఎఫ్ ఎఫ్ ఓ, మత్స్య శాఖ ములుగు జిల్లా పేసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, 22గ్రామాల మత్స్య సంఘాల అధ్యక్షులు బంగారి సాంబయ్య, చర్ప చంద్రశేఖర్, మల్లెల నాగేశ్వరావు, మల్లెల మనోహర్, అల్లెం సంజీవ్, వట్టం విశ్వనాథం, 13గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పేసా మొబిలైజర్లు అల్లెం నవీన్, సిద్దబోయిన నర్సింగరావు, ఎల్లబోయిన నగేష్, తదితరులు పాల్గొన్నారు.



అక్షరాస్యతా, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-ములుగు

నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో అక్షరాస్యతా, పరిసరాల పరిశుభ్రతపై భూపాలనగర్ గ్రామం మల్లంపల్లి బ్రాంచి ఆధ్వర్యంలో కళాజాత బృందం ద్వారా బుర్రకథా, జానపద గేయాలు ఆటపాటలతో అవగాహన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు నాబార్డ్ ఏజీఎం రవి చైతన్య హాజరై మాట్లాడారు. ప్రతి ఖాతాదారుడు బ్యాంకు అందించే సేవలు ఉపయోగించుకోవాలని, వ్యవసాయ పంట రుణాలు సంవత్సరం లోపు రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ వస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలో అర్హత ఉన్న ప్రతి ఖాతాదారులు చేరాలి అని పేర్కొన్నారు. గ్రామమంలో పరిసరాల పరిశుభ్రత పాటించండి రోగాల దూరం చేయండి అని స్వచ్ఛత హే సేవ గురించి వివరించారు. ఈ సదస్సులో ఏపీజీవీబీ ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ ఎం ప్రేమ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్స్ ,ఏ రాజగోపాల్, జి సమంత్, కుమార్, బ్యాంకు మిత్ర వెంకన్న, ఎం.వి కళాజాత విజయ్ బందం , గ్రామ రైతులు పాల్గొన్నారు.



బాల రక్షాభారత్ బహుమతులు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట జెడ్పీ పాఠశాలకు బాల రక్షాభారత్ సంస్థ ఆధ్వర్యంలో ప్యూర్ ప్లే స్వచ్ఛంద సంస్థ పుస్తకాలను, డస్ట్ బీన్లను బహుమానంగా అందజేశారు. బుధవారం మండలంలోని రాజుపేట ప్రధానో పాధ్యాయుడు బానోతు బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బాల రక్షాభారత్ కోఆర్డినేటర్ కె రమేష్, పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను, తరగతి గదులను డస్ట్ బిన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పీఏసీఎస్ కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దొడ్డు, సన్న రకం ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500లను బోనస్ ప్రకటించిందని వాటి కొనుగోలులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సన్నరకం ధాన్యాన్ని గుర్తించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో డిజిటల్ మైక్రోకాలిపర్స్, ప్యాడీక్లీనర్స్, డ్రయ్యర్స్‌ను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యంబస్తాలకు ఎరుపురంగు, దొడ్డురకం ఆకుపచ్చరంగు దారంతో కుట్లు వేయాలన్నారు. సన్నరకం ధాన్యం నింపే కొత్త సంచులను తిరగేసి ధాన్యం నింపిన అనంతరం వాటికి సంబంధించిన వివరాలను సంచులపై ఎస్ గుర్తుతో పాటు సెంటర్ నెంబర్ స్టెన్సిల్తో మార్క్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి వ్యవసాయ అధికారులు అందించిన టోకెన్ ఆధారంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలును చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ఉమారాణి, మేనేజర్ మహేందర్, జిల్లాసహకార అధికారి నీరజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జేడీ రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, ఇతరఅధికారులతోపాటు ప్యాక్స్ కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

నైతిక విలువలకు కట్టుబడిన వ్యక్తి రతన్ టాటా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నైతిక విలువలకు కట్టుబడిన వ్యక్తి రతన్ టాటా అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన దివంగత రతన్ టాటా సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ బాధ్యులు మాట్లాడుతూ రతన్ టాటా సమాజానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. రతన్‌టాటాకు భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత ప్రభుత్వం ఆ దిశగా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె అనితా రెడ్డి,కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సంస్థ బాధ్యులు ఆచార్య కొక్కొండ విజయబాబు, శనిగరపు రాజమోహన్, ఖాజీపేట పురుషోత్తం, ఆచార్య జి.నరసింహమూర్తి, విప్పనపల్లి రవికుమార్, డాక్టర్ అనసూరి చంద్రమౌళి, వెలాంగిణి, ఆచార్య వెలుదొండి రవికుమార్, అశోక్, రావులకొలను రామమూర్తి, లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ అనుబంధ పనులపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులతోపాటు అనుబంధ పనులపై కూడా క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టిసారించాలని డీఆర్‌డీఓ పీడీ నాగపద్మజ, ఏపీడీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షసమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ పంచాయతీల వారిగా ఉపాధి హామీ పనుల ప్రగతి గురించి అలాగే గ్రామాల వారీగా జరుగుతున్న కొత్తపనులు గుర్తింపు ప్రక్రియపై సవివరంగా సమీక్షించారు. అలాగే రాబోయే సంవత్సరానికి నర్సరీ ఏర్పాటుపై సిద్ధంగా ఉండాలని వెంటనే మీ లక్ష్యాల మేరకు నర్సరీకి మట్టి తెప్పించుకొని బ్యాగులు నింపేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఆత్మకూరు మండలంకు సంబంధించి ఎక్కువ ఇన్ ప్రోగ్రెస్ పనులు ఉన్నందున వెంటనే పూర్తయిన పనులు అదేవిధంగా అవసరం లేని పనులు కంప్లీట్ స్టేటస్‌లోకి మార్చాలన్నారు. శానిటేషన్ కు సంబంధించి వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, డ్రైనేజ్‌అండ్‌లో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.సమావేశం లో ఎంపీడీవో శ్రీ శ్రీనివాస్ రెడ్డి , ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూరు

వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ ఆర్ సంతోష్ తెలిపారు. బుధవారం ఆత్మకూరు ఎస్ఐ, సిబ్బంది ఆత్మకూరు-కామారం రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న మండల కేంద్రానికి చెందిన పాండవుల అర్జున్‌ను పట్టుకుని 34లీటర్ల గుడుంబా,వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మంజుల

నవతెలంగాణ-శాయంపేట



కన్న తల్లిదండ్రులు కానరాని లోకానికి వెళ్లిన సోదరుడి చేయూతతో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ, బీఈడీ పూర్తి చేసిన సరస్వతీ పుత్రిక ఇటీవల డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి పీఈటీ కొలువు సాధించింది. వివరాల్లోకి వెళ్తే శాయంపేటకు చెందిన దైనంపల్లి లక్ష్మి-ఎల్లయ్య దంపతులకు కుమారుడు బాబు, కుమార్తె మంజుల ఉన్నారు. వీరు కూలి పని చేస్తూ పిల్లలను చదివించారు. తల్లి లక్ష్మీ 2012 లో, తండ్రి ఎల్లయ్య 2017 లో మరణించారు. బాబు పదవ తరగతి పూర్తి కాగానే పెయింటింగ్ పని చేస్తూ తండ్రికి ఆర్థిక తోడు అందిస్తూ చెల్లెను చదివించాడు. తల్లిదండ్రులు దూరమైన బాధనుదిగమింగి మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బీఈడీ (బిపిటి) కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేసింది. ఇటీవల జరిగిన డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి పీఈటిగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టింగ్ తీసుకొని విధుల్లో చేరింది. తల్లిదండ్రులు దూరమైనప్పటికీ సోదరుడి ఆదరణతో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి పీఈటీగా కొలువులో చేరడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. మంజుల స్పూర్తిగా యువత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

హౌజుబుజుర్గులో ఆర్‌టీఐ వారోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గులో సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలు పరకాల డివిజన్ కన్వీనర్ నేరెళ్ల అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌజుబుజుర్గు గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అతిథి అధ్యాపకులను ఆదుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 425 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654మంది గెస్ట్‌లెక్చరర్‌లను ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొగ్గేల తిరుపతి హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బలోపేతమే లక్ష్యంగా రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా పనిచేస్తూ నిరుపేద విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, చాలీచాలని జీతాలతో బతుకులు వెళ్లదీస్తున్న గెస్ట్ అధ్యాపకులకు, రెగ్యులర్ జేఎల్ నియామకంతో సంబంధం లేకుండా, ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అలాగే గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వీరి జీతాలను విడుదల చేసి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వీరికి రూ.42 వేతనం చెల్లించడంతో పాటు, వీరిని గెస్ట్ సిస్టం నుండి ఎంటీఎస్‌గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంతర్జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి : కలెక్టర్ ప్రావీణ్య

- అట్టహాసంగా సీఎంకప్ టార్చ్ రిలే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ వేయిస్తంభాల దేవాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు పల్లెల నుండి ప్రపంచస్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలనేలక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 టార్చ్ రిలే ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ పల్లె నుండి ప్రపంచ స్థాయి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం సీఎంకప్‌ను నిర్వహిస్తుందన్నారు. త్వరలో ప్రారంభమయ్యే సీఎంకప్ పోటీల్లో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వివిధ క్రీడాంశాలలో క్రీడాకారులు రాణించి రాష్ట్రంలోనే హనుమకొండను నంబర్ వన్ గా నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. వరంగల్ నుండి వచ్చిన సీఎంకప్ టార్చ్‌ను కలెక్టర్, సీపీ, జిల్లా యువజన, క్రీడలఅధికారి గుగులోత్ అశోక్ కుమార్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి.అజీజ్‌ఖాన్, తదితరులు స్వీకరించి వేయిస్తంభాల గుడి వద్దనుండి అధిక సంఖ్యలో తరలి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువకు లు సీఎం కప్ టార్చ్‌తో ర్యాలీగా హనుమకొండ కలెక్టరేట్ వైపు బయలుదేరారు. ఈ ర్యాలీ వేయిస్తంభాల దేవాలయం వద్ద నుండి హనుమకొండ చౌరస్తా, పోలీస్ కమిషనరేట్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, కాళోజీ జంక్షన్, వరంగల్ కలెక్టరేట్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది సాగింది. రన్‌లో భాగస్వాములైన యువత దారి పొడవున అశేష ప్రజానీకం ఉత్సాహంగా కేరింతలతో జోరుగా కొనసాగింది. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వద్ద సీఎం కప్ టార్చ్ ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అధికారులు ఏఎస్‌కె. గోకుల్, మధు, రతన్ బోస్, సారంగపాణి, ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, పవన్‌కుమార్, రమేష్‌రెడ్డి, శ్యామ్, ప్రొఫెసర్ రవికుమార్, ప్రిన్సిపల్ ఎటిబిటీ ప్రసాద్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కులం పేరుతో మున్సిపల్ మహిళా కార్మికులపై ధూషణ
- సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల రాస్తారోకో



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండల కేంద్రంలో డ్యూటీలో ఉన్న దళిత మున్సిపల్ మహిళా కార్మికుల ను అకారణంగా బూతులుతిడుతూ, కులంపేరుతో దూషించిన గాంధీనగర్ బట్టలబజారుకు చెందిన బట్టల వ్యాపారి చెన్నూరి శ్రీనివాసుపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించా లని డిమాండ్‌చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల కేంద్రంలో బస్‌స్టాండ్ వద్ద హన్మకొండ-కరీంనగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దాదాపు రెండు గంటలు రాస్తారోకోచేయగా, కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య, కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మందసంపత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రాస్తారోకోని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో కూడా ఇదే చెన్నూరి శ్రీనివాసు మున్సిపల్ జవాన్‌గా పనిచేస్తున్న బిక్షపతిని అకారణంగా కులం పేరుతో తిట్టి దాడిచేయగా అప్పుడు పెద్ద మనుషులలో మాట్లాడి రూ.30వేల జరిమానా విధించడం జరిగిందని వారు తెలిపారు. అయినప్పటికీ అతనిలో ఏమాత్రం మార్పు రాక పోగా, మళ్లీ ఈ నెల 14న మున్సిపల్ పారిశుధ్య పనులలో నిమగ్నమై ఉన్న ముగ్గురు మహిళా దళితకార్మికులను అత్యంత నీచంగా మాదిగ అని కులం పేరుతో దుషిస్తూ, జీతాలు పెరగడం వల్ల సరిగా పనిచేయడం లేదని నానా బూతులు తిట్టడం జరిగిందని ఈ విషయాన్ని వారి జవాను బొంకూరి నాగరాజుకు తెలుపడంతో ఈ నెల 15న ముగ్గురు మహిళలు,జవాన్‌గా నాగరాజు వెళ్లి మా మహిళలను కార్మికులను ఎందుకు తిట్టావు అని అడిగితే నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను, మీకు దిక్కుఉన్న చోట చెప్పుకోండని, ఏంచేస్తారో చేసుకొండని మహిళలను, నాగరాజు జవానును మళ్లీ తిట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయంపై బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో బాధితులు పిర్యాదు చేశారని వారు తెలిపారు. కులం పేరుతో దూషించిన చెన్నూరు శ్రీనివాస్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, లేనట్లయితే మున్సిపల్ కార్మిక ఉద్యమాన్ని జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కూడా విస్తరింప చేయాల్సి వస్తుందని సీఐటీయూ నాయకులు ఉప్పలయ్య, మంద సంపత్‌లు హెచ్చరిం చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ హ సన్‌పర్తి మండల సీఐటీయూ కార్యదర్శి పుల్ల అశోక్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి బొంకూరి నాగరా జు, వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘాల రాజు, జిల్లా కమి టీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
- అశోక జంక్షన్ సర్కిల్‌లో విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం నగరంలోని అశోక జంక్షన్ సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.8వేలకోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంద్ నిర్వహించి దీక్షలుచేపట్టారన్నారు. ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించక పోవడంతో అక్కడ ఉన్న భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్ అభిషేక్, ప్రదీప్, సాయి సందీప్, రాజ్‌కుమార్, అనూష ప్రవళిక,అంజలి శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



అమలులోకి వచ్చిన నూతన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో రెవెన్యూ, పోలీస్, విద్య, విద్యుత్, రవాణా, ఎక్సైజ్, పౌర సరఫరాలు, మైనింగ్, యాంటీ నార్కోటిక్స్, వైద్య ఆరోగ్య, తదితర శాఖలఉన్నతాదికారులతో భారతీయ నూతన న్యాయ చట్టాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, రోడ్డు భద్రత అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న రేషన్‌బియ్యాన్ని పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలపై దృష్టి సారించేందుకు మండల, జిల్లాస్థాయిలో అధికారులు సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా న్యాయచట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ఐపిసి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలవుతున్నాయన్నారు. ఐపీసీ స్థానంలోభారతీయ న్యాయ సంహిత, సిఆర్పిసి స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఐఈఏ స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో పెరిగిందన్నారు. పెరిగిన సాంకేతికతతో నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. నూతన చట్టాలలో మహిళలు, చిన్నారుల రక్షణకు, భద్రతకు అనేక అంశాలు పొందుపరిచి ఉన్నాయన్నారు.

జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖసంస్కరణలు, చట్టాలఅమలు తీరుపై మంచి పేరుందన్నారు. జిల్లాలోఅధికారుల సమన్వయం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నియంత్రణకు తోడ్పాటునందించాలన్నారు. నూతన న్యాయ చట్టాలపై పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరు, తీసుకుంటున్న చర్యలపైవివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్వో వైవి.గణేష్, డీసీపీ సలీమా, డీఈఓ వాసంతి, డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, ఏసీపీలు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో ఆరుగురికి గాయాలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

పిచ్చికుక్క దాడిలో ఆరుగురికి గాయాలైన సంఘటన మండలంలోని ముల్కనూర్‌లో బుధవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివ రాలు ప్రకారం గ్రామంలో పిచ్చికుక్క తిరుగుతూ దొండ మహేందర్, గుడికందుల రమేష్, మాడుగుల పోచమ్మ, గొర్రె లక్ష్మి, వి.లక్ష్మి, ఈ ఓదెమ్మలను తీవ్రంగా గాయపరచ డంతో ముల్కనూరు ప్రభుత్వ పిహె చ్‌సీలోప్రథమ చికిత్స చేయించుకు న్నారు. సిబ్బంది 108 సహాయంతో వారిని ఎంజీఎంకు తరలించారు. పి చ్చికుక్క దాడితో గ్రామస్తులు భ యాం దోళనకు గురయ్యారు.

ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్‌రావు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భాస్కరరావు పిలుపునిచ్చారు. మండలంలోని మాందారిపేట, శాయంపేట, గంగిరేణిగూడెం, కేజీబీవీ, సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 అక్టోబర్ వరకు మూడు సంవత్సరాల బోధనా అనుభవం గల ఉపాధ్యాయులంతా తమ ఓటు హక్కునమోదు చేసుకోవాలన్నారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న, టీఎస్ యుటిఎఫ్ బలపరుస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బాధ్యులు పి.చంద్రయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు

- దీపావళి నాటికి సానుకూల నిర్ణయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇండ్లస్థలాల సమస్య కొలిక్కి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూలంగా స్పందించడంతో బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్ లోని మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సీఎం, రెవెన్యూ శాఖమంత్రి సానుకూలమైన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. గతంలో సొసైటీలకు కేటాయించిన స్థలాలతో పాటు మరికొంత స్థలాన్ని సేకరించి అర్హులైన జర్నలిస్టులకు అందరికీ నివేశన స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సొసైటీల బాధ్యులు, యూనియన్ల నాయకులు కలిసికట్టుగా అర్హులైన జర్నలిస్టుల జాబితాను రూపొందించి అందజేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. అన్నీకలిసి వస్తే దీపావళి పండుగ నాటికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూల నిర్ణయం వెలువడగలదని, వివిధ యూనియన్‌ల నాయకులు, సొసైటీల బాధ్యులు, సిక్స్ మెన్ కమిటీ సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. అలాగే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం అదనపు భూమి కోసం ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లి భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని చెప్పడం అభినందనీయమన్నారు.

ఈ సమావేశంలో వివిధ యూనియన్ ల, హౌసింగ్ సొసైటీల, సిక్స్ మెన్ కమిటీ బాధ్యులు వల్లాల వెంకట రమణ, సీహెచ్ సుధాకర్, బీఆర్ లెనిన్, పిన్నా శివకుమార్, బొక్క దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, బొల్లారపు సదయ్య, కక్కెర్ల అనిల్ కుమార్, ఎం. రాజేంద్ర ప్రసాద్, సోమ నర్సయ్య, పి.వేణుమాదవ్, పివి. మదన్ మోహన్, దుర్గా ప్రసాద్, కొండం రవీందర్ రెడ్డి, ఎస్.భాస్కర్ రావు, ఎం. రవీందర్ రావు, వసంత్, వహీద్ గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ధరణికి నాయకుల నివాళి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండలం పెంబర్తికి చెందిన కానిస్టేబుల్ జోర్క ధరణి పార్థివదేహంపై పలువురు రాజకీయ నాయకులు పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ధరణి నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూఅగ్నిప్రమాదానికిగురై చికిత్స పొందుతూ మృతిచెందగా పలువురు నాయకులు ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరా మర్శించిన వారిలో బందెల రాజభద్రయ్య,బండి రజనీకుమార్, దావరవి,దండ్రే శ్రీనివాస్, ఊరబిండి ఓంకార్, కొయ్యడ గోపి, సొరం నాగరాజు, గోపి ఉన్నారు.

మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జంగ సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి అనారోగ్యంతో మరణించగా బుధవారం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం శాయంపేట మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి గుండె శస్త్ర చికిత్స జరుపుకోగా, మాజీ ఎంపీపీ సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచులు అరికిళ్ళ ప్రసాద్, గజ్జెల లావణ్య రాజు, పొడమేకల మమతా సంపత్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, నాయకులు రాజేందర్, కరణ్ బాబు పాల్గొన్నారు.

ఎంఈవోను కలిసిన ఎస్జీటీలు

నవతెలంగాణ-వేలేరు

డీయస్సీ 2024 ద్వారా నియామకమై వేలేరు మండలానికి కేటాయించబడి పాఠశాలల్లో చేరుతున్న 10మంది ఎస్జీటీ ఉపాధ్యాయులను ఎమ్మార్సీలో ఎంఈవో మొగిలిచెర్ల చంద్రమౌళి విధుల్లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం జి రాజన్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రొండ్ల భాను ప్రసాద్ రెడ్డి, గంటె సదయ్య, సీఆర్‌పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, సిహెచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండల కేంద్రం భీమదేవరపల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో వంగర వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. థైరాయిడ్, హిమోగ్లోబిన్, బ్లడ్ షుగర్, బ్లడ్ గ్రూపు పరీక్షలు చేశారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముతార్ రెహమాన్, డాక్టర్ రుబీనా, మౌనిక, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్‌లో సత్తా చాటిన చరిష్మా

నవతెలంగాణ-ఐనవోలు

మండల పరిధిలోని పంతినికి చెందిన ఆత్మకూరి చరిష్మా నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటింది. 604 మార్కులతో రాష్ట్రంలో 877 ర్యాంకుతో కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు చరిష్మాను అభినందించి శాలువతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుడు సతీష్‌కుమార్, కార్యదర్శి పబ్బతి సత్యనారాయణ, తమ్మిలక్ష్మీనారాయణ, వేంశెట్టి బోసు, దుబ్బా శ్రీనివాస్, బీరవెల్లిసంతోష్ కుమార్, ఆత్మకూరు వెంకటరమణ, బీరవెల్లి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
గురువారం అక్టోబర్ 17, 2024 www.navatelangana.com

ఉపాధ్యాయులందరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్



నవతెలంగాణ-టేకుమట్ల

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ కుమార్ పిలుపుమేరకు వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపా ధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలపై ఉన్నత పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులందరూ విధిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ప్రోగ్రెస్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు టేకుమట్ల వారు చేపట్టిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమం టేకుమట్ల మండలంలోని వెలిశాల గర్మిళ్లపల్లి పాఠశాలలో జరిగింది. 2018 నవంబర్ నుండి 2024 నవంబర్ వరకు ఆరు సంవత్సరాల లో కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో బోధించిన సర్వీస్ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ నమోదు చేసుకోవచ్చు. ఈ సదవకాశం నవంబర్ 6వతేదీ వరకు ఉందని, జిల్లాలోని ప్రతి మండలంలోని అర్హులైన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని 100 శాతంఎన్‌రోల్‌మెంట్ ఉండే విధంగా చూసుకోవాలని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మాన్యువల్ గాను సంబంధిత ఫారంలను నింపి మండల రెవెన్యూ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో గాని సమర్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు మన సంఘం అభ్యర్థిని గెలిపించుకోవాలని కిరణ్ కుమార్ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టేకుమట్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ హకీం, పప్పుల సునీల్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, జగన్నాథం మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ఉమారాణి, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ మండల ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహదేవ్‌పూర్ మండల్ నూతనంగా వచ్చిన ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన తక్షణమే పరిష్కారం చూపాలని, దాంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సంబంధించి కనీస మౌళిక సదుపాయాలు లేకపోవడంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి వాష్ రూమ్స్, తాగడానికి నీరు, సరిపడా క్లాస్ రూమ్స్ ఇలా అనేకమైన సమస్యలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎదురవుతున్నాయని, వీటిపైన ప్రత్యేక దృష్టి సాధించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలాగా కృషిచేయాలని ఎంఈవోను కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరి సాగర్, బాడిస్ ప్రణయ్, కుమ్మరి రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు డీటీఎఫ్ స్వాగతం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహదేవ్‌పూర్ మండలశాఖ పక్షాన నూతన డీఎస్సీ-24లో ఎంపిక చేసి మహాదేవపూర్ మండలంలోని ఉపాధ్యాయ ఖాళీలలో మొత్తం నింపిన జిల్లా విద్యా శాఖకు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహాదేవపూర్ మండల శాఖ పక్షాన బుధవారం కృతజ్ఞతలు తెలియజేశారు. డీటీఎఫ్ జిల్లా ప్రాతినిధ్యం వల్ల మహాదేవపూర్, పలిమెల, మహాముత్తారం, కాటారం మలహర్ రావు మండలాలలో ఉన్న అన్ని ఖాళీలు నింపి మారుమూల మండలాల విద్యా పురోగతికి సహకరించిన తెలంగాణా ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు డీటీఎఫ్ మహదేవ్‌పూర్ మండల శాఖ, జిల్లా శాఖ ఎల్లవేళలా కృతజ్ఞతలు అందిస్తుందని జోనల్ భాద్యులు బొమ్మన తిరుపతి రెడ్డి అన్నారు. నూతనంగా మహదేవ్‌పూర్ మండలానికి కేటాయించబడిన కొత్త టీచర్స్ అందరికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.శంకరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని మించిన ఉద్యోగం ప్రపంచంలో లేదని, ఉపాధ్యాయులు చిత్త శుద్ధితో పని చేసి విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి కొత్త టీచర్స్ అందరికి స్వాగతం పలికి సానుకూల ధృక్పధంతో పని చేస్తూపొతే ఈ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. ఈ కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో మధ్య మధు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో ఉర్దూ హెచ్ఎం ప్రకాష్ బాబు, శ్రీనివాస్, వీరేశం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'నవ తెలంగాణ' కథనానికి స్పందన

సీసీ రోడ్డు కబ్జా చేసిన వ్యక్తికి నోటీస్ జారీ

నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-మల్హర్‌రావు

నవ తెలంగాణ వరంగల్ దినపత్రికలో బుధవారం ప్రచురించిన మల్లారంలో సీసీ రోడ్డు కబ్జా, అనే కథనానికి పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ స్పందించారు. బుధవారం సీసీ రోడ్డు కబ్జాకు పాల్పడిన నెరుడుగొమ్మ కాంతారావుకు నోటీస్ జారిచేసినట్లుగా కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడారు. అక్రమంగా సీసీ రోడ్డును అనుకొని నిర్మాణం చేపట్టిన ప్రహరీ గోడను పరిశీలించినట్లుగా తెలిపారు. కబ్జాకు యత్నం చేసిన వ్యక్తి మూడు రోజుల్లో సంజాయిసీ ఇవ్వకుంటే మరో నోటీస్ జారీ చేసి, పంచాయతీ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లుగా తెలిపారు.

రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ పెద్ద బోగస్

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్



నవతెలంగాణ-టేకుమట్ల

రైతులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ పెద్ద బోగస్ అని బీఆర్ఎస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంబుధవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రూ.ండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల సందర్భంలో వాగ్దానం చేసింది కాని, సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని, ఇంకా సగం మందికి కాలేదని, రైతు రుణమాఫీ అనేది పెద్ద బోగస్ అని అన్నారు, చాలామంది రూ.రెండు లక్షల లోపు రుణమున్న వారికి రేషన్ కార్డు లేదని, ఆధార్ లింకు కాలేదని, రైతు సకాలంలో రెన్యూవల్ చేసుకోలేదని వంటి కారణాల వల్ల చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. దాదాపుగా మండలంలోని ప్రతి ఊరిలో 40 నుంచి 50 మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతులు తమకు రుణమాఫీ అయితదో కాదోనని ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రూ.రెండు లక్షల లోపు రుణం డబ్బులు బ్యాంకులో వేసి రైతులను రుణం విముక్తులు చేయాలన్నారు. మండలంలోని రైతులకు అండగా బీఆర్ఎస్‌పార్టీఅండగాఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కార్మికశాఖ మండల.అధ్యక్షుడు నేరెళ్ళ రామకృష్ణాగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్, బిలకంటి ఉమేందర్‌రావు, మారం లింగారెడ్డి, మేకల రాజు, గువ్వాడి లక్ష్మణ్, మమ్మద్ అక్రమ్, శ్రవణ్, చలకాని రాకేష్, పాల్గొన్నారు.

యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-భూపాలపల్లి

నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లా లో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్నా, చేసుకో లేకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకొని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ కమిటీలు.. అధికారులకు బాధ్యతలు..

డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ షురూ.. పేదల్లో చిగురించిన ఆశలు..



నవతెలంగాణ-మల్హర్‌రావు:

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఎన్నికల హామీలో భాగంగా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఎంపికను స్థానికులకే అప్పగించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కమిటీల నియామకం ప్రారంభించింది. మండలంలో 15 పంచాయతీల్లో 126 వార్డులు ఉన్నాయి. వాటి పరిధిలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు అర్హులను ఎంపిక చేయడానికి రెండు రోజులుగా ఇందిరమ్మ కమిటీలను నియమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గత 11న అందుకు సంబంధించిన జీఓ 33ను అధికారులు విడుదల చేశారు. అయితే 13వరకు సెలవులు కావడంతో 14 నుంచి ఈప్రక్రియ ప్రారంభించారు. ఈకమిటీల నిర్వహణ బాధ్యతలు మండలస్థాయి అధికారి ఎంపిడిఓ, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు.

కమిటీ సభ్యులు వీరే..

గ్రామాల్లో ప్రస్తుతం సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ ప్రత్యేక అధికారులు చైర్మన్లు గాను, ఇద్దరు మహిళా గ్రూపు సభ్యులు, గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన మరో ముగ్గురితో పాటు పంచాయతీ కార్యదర్శి ఈ కమిటీలో ఉంటారు. అలాగే మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇద్దరు మహిళా గ్రూపు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారు ముగ్గురు, ఒక్క వార్డు అధికారి ఈకమిటీల్లో సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం గ్రామాల్లో ఈకమిటీల నియామకం ముమ్మరంగా సాగుతోంది. కాగా, ఇండ్లు మంజూరయ్యాక నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చూడాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీలపైనే ఉంటుంది. ఇంటి నిర్మాణానికి మూడు విడతల్లో రూ.5 లక్షలు లబ్దిదారుడి ఖాతాల్లో జమ చేయనున్నారు. కమిటీల ఏర్పాటు పూర్తయ్యాకనే తరువాత విధి విధానాల గురించి ప్రకటిస్తారని సమాచారం.

నిబంధనలు ఇలా..

కమిటీ సభ్యులు పేద, మధ్యతరగతి వారై ఉండాలి. జాతీయ ఆహార భద్రత కార్డు తప్పనిసరి. అద్దె భవనాల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యం. ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు అవకాశం. సొంత ఇంటి జాగా కలిగి ఉండాలి.

నేడు చలో వరంగల్ మహాధర్నాను విజయవంతం చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జేఏసీ ఆర్టిజన్ కన్వర్షన్ సాధన కన్వీనర్ మోత్కూరి కోటి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేటి చలో వరంగల్ మహాధర్నాను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జేఏసీ ఆర్టిజన్ కన్వర్షన్ సాధన కన్వీనర్ మోత్కూరి కోటి పిలుపునిచ్చారు. బుధవారం కోటి విలేక రులతో మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేయిస్తూ గత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని 2017లో 23, 667 మంది కాంట్రాక్టు కార్మికులను మోసం చేసిందని. 2024 సంవత్సరం నేటి వరకు కొంతమంది రిటైర్మెంట్ అయ్యారని, కొంతమంది ఆర్టిజన్ కార్మికులు ఆత్మహత్య చేసుకోగా వారిలో 19553 మంది ఆర్టిజన్ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా నేటి వరకు ప్రభుత్వం, యాజమాన్యం ఆర్టిజన్ కార్మికుల సమస్య పరిష్కారం చూపడంలేదని, ప్రజా ప్రభుత్వంలోనైనా న్యాయం జరగాలని వరంగల్ టీజీ ఎన్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రాష్ట్ర ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో టీజీ ఎన్పీడీసీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్ జెన్కో, ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాధర్నను విజయవంతం చేయాలన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ అవుతున్నారన్నారు. 20 సంవత్సరాల నుండి విద్యుత్ శాఖను నమ్ముకొని పర్మినెంట్ ఉద్యోగులు చేసే పనిని ఆర్టిజన్ కార్మికుల చేస్తున్నా అతి తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ కార్మికులు ఖాళీ చేతులతో ఇంటికి వెళుతున్న పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే విద్యుత్ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులలో ఆర్టిజన్ కార్మికులతోని కన్వర్షన్ చేస్తూ పూర్తిస్థాయి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, లేనిఎడల జేఏసీ ఆర్టిజన్ కన్వర్షన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఖరీఫ్ సీజన్‌లో రైస్ మిల్లర్ల సమస్యలకు పరిష్కారం చూపాలి





కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేత..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైస్ మిల్లర్ల సమస్యల ను పరిష్కరించాలని ఇన్‌ఛార్జ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఇన్‌ఛార్జ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ తిరుపతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు లను కలిసి వినతి పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఆల్లూరి రవీందర్‌రెడ్డి, భిక్షపతి, కాసిడి రవీందర్‌రెడ్డి, యామిని సంతోష్, గడ్డం వెంకటస్వామి, రఘుపతిరెడ్డి, అభినవ్, పొరండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్‌కు సన్మానం..



నవతెలంగాణ -కోల్ బెల్ట్:

భూపాలపల్లి ఏరియాకు శ్రీరాం పూర్ ఏరియా నుండి బదిలీపై వచ్చిన సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ సిలివేరి మురళీమోహన్‌ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీ ఈయూ-సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్అండ్ పీసీ ఆఫీసులో ఎస్సీఈయు భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో ఎస్ఎన్ పీసీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమక్షంలో మురళీమోహన్‌ను శాలువా పూల బొకేతో సత్కరించారు.

కారు ప్రమాదంలో గ్యాస్ గోదాం ఇన్‌ఛార్జ్ సారయ్య మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కార్యాలయ సిబ్బంది..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే హెచ్‌పీ గ్యాస్ గోదాం ఇన్‌ఛార్జ్‌గా గతంలో పనిచేసిన సారయ్య కారు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం తన కుమారుడు కోడలు పిల్లలతో కలిసి కారులో చెన్నైకి బయలుదేరిన సారయ్య పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దగ్గర మండలంలోని 16వ జాతీయ రహదారిపై కారుకు కుక్క అడ్డు రావడంతో రోడ్డుకు పక్కన ఉన్న రీలింగ్‌కు ఢీకొని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సారయ్య (70)అక్కడికక్కడే మతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న సారయ్య కొడుకు కోడలు, చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా దగతుర్తి ఎస్సై జంపానకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్‌పీజీ గ్యాస్ గోడౌన్ ఆఫీసర్‌గా పనిచేశారు విషయం తెలుసుకున్న మహదేవ్‌పూర్ గిరిజన సహకార సంఘం కార్యాలయ సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఎన్‌జీవో మండల కమిటీ నియామకం

అధ్యక్షులుగా సుంకె మధు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బుధవారం ప్రెస్ క్లబ్ ఆవరణలో జాతీయ మానవ హక్కుల మండలి ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఎన్‌జీవో మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఎన్‌జీవో జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు సూచనల మేరకు మండల కమిటీ ఎన్నిక జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు కొరిపెల్లి ప్రశాంత్ తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ మండల అధ్యక్షులుగా సుంకె మధు, ప్రధాన కార్యదర్శిగా గోగుల నాగేందర్, ఉపాధ్యక్షులుగా మెరుగు నరసింహస్వామితో పాటు కమిటీ సభ్యులుగా మోతే సాంబయ్య, తూడిచెర్ల దుర్గయ్య, పత్తి మల్లేష్, తాండ్ర వెంకటరమణ, మోటం వెంకటేశ్వర్లు, వెన్నంపల్లి మహేష్, కారెంగుల బాపురావులను నియమించారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆర్గనైజర్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, ఇమ్మడిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి

డీవీఎహెచ్‌వో కుమారస్వామి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను విధిగా వేయించాలని డీవీఎహెచ్‌వో (డిస్ట్రిక్ వెటర్నరీ అనిమల్ హస్బెండ్ ఆఫీసర్) కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని అంకుషాపురం గ్రామంలో-65, మొట్లపల్లి గ్రామంలో-69 పశువులకు ఉచితంగా గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం డీవీహెచ్‌వో మాట్లాడారు. పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచితంగా నెల రోజుల పాటు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. పశువులకు వ్యాధి సోకకుండా ముందుగానే టీకాలు వేయించాలన్నారు. మండలంలోని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏడీ గోపాలకృష్ణ, డాక్టర్ రాకేష్ శర్మ, వెటర్నరీ అసిస్టెంట్ శారద, గోపాలమిత్ర శ్రీనివాస్, చిరంజీవి, తిరుపతి రైతులు పాల్గొన్నారు.





బుద్ధారంలో భగ్గుమన్న పాలి పగ..!

20 మందితో కలిసి దాడి..

రెండు ఇండ్ల సామాగ్రిని ధ్వంసం చేసిన సవతి తల్లి కొడుకు

బియ్యాన్ని సెప్టిక్ ట్యాంక్ లో పోసిన వైనం

పెండ్లి కొరకు తెచ్చిన బంగారం. డబ్బులు ఎత్తుకెళ్లారని ఆరోపణ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో పాలి పగలు భగ్గుమన్నాయి. సవతి తల్లి కొడుకు 20 మంది గుండాలను తీసుకువచ్చి ఇద్దరు అన్నల ఇండ్లల్లోకి మంగళవారం అర్ధరాత్రి ప్రవేశించి వీరంగం సృష్టించాడు. ఇంట్లో ఉన్న ఏ వస్తువును వదలకుండా ధ్వంసం చేశాడు. బీరువాలో ఉన్న బట్టలు, డబ్బులు బంగారం సైతం వదలకుండా విధ్వంసం సృష్టించాడు. కారంపొడిని సైతం పారబోసి బియ్యాన్ని సెప్టిక్ ట్యాంకులో పారబోశాడు. దేకోలం మంచాలు, బల్లలు, సైకిల్ మోటార్లను సైతం వదలకుండా పగలగొట్టిన సంఘటన బుద్ధారం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బుద్ధారం గ్రామానికి చెందిన గంధం కుమారస్వామి. గంగం పరమేష్‌లు తోడబుట్టిన అన్నదమ్ములు. వీరు బుద్ధారంలో గత కొన్ని సంవత్సరాలుగా ఒకే ఇంట్లో పక్క పక్కన నివాసం ఉంటున్నారు. వీరి సవతి తల్లి వెంకటలక్ష్మి కూడా వీరిపక్కనే ఉంటుంది. ఈక్రమంలో వెంకటలక్ష్మి గుడుంబా అమ్ముతుండగా కుమారస్వామి పరమేష్‌లు గుడుంబా అమ్మవద్దని చెప్పారు దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. వెంకటలక్ష్మికి దెబ్బలు తగిలినట్లు. ములుగు సామాజిక ఆస్పత్రిలో అడ్మిట్ అవుతుంది. విషయం తెలుసుకున్న వెంకటలక్ష్మి కొడుకు గంధం నాగరాజు. 100కు డయల్ చేస్తాడు. దీంతో పోలీసులు వచ్చి ఇరువురికి నచ్చచెప్పి వెళ్తారు. దీంతో నాగరాజు తన బంధువులను దాదాపు 20 మందిని పిలిపించుకొని అర్ధరాత్రి వరకు మద్యం తాగించాడు. అప్పటికే అక్కడ ఉన్న కొందరు కుమారస్వామి, పరమేష్‌లకు సమాచారం ఇవ్వడంతో వాళ్ళ ఇంట్లో నుండి బయటికి వెళ్లేసరికి 20 మంది ఒక్కసారిగా వచ్చి తలుపులను తన్ని ఇంట్లోకి వెళ్లి ప్రతి వస్తువును వదలకుండా ధ్వంసం చేస్తారు. కలర్ టీవీ. దేకోలం మంచాలు. బల్లలు, కుర్చీలు, బట్టలు, పసుపు, కారం, ప్రతి వస్తువును బయటపడేశారు. బియ్యం సంచులను బయటికి తెచ్చి సెప్టిక్ ట్యాంకులో పారబోశారు. అక్కడ ఉన్న ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. ఇల్లు మొత్తం చిందరవందరగా చేశారు. పారిపోయిన వారిని చంపేందుకు గాలిస్తుంటారు. వాళ్ళ కనబడకపోవడంతో ఊరంతా తిరిగి వెళ్లిపోయినట్లు బాధితులు బోరుమన్నారు.

పెండ్లికి తెచ్చిన రెండు తులాల బంగారం, రూ.రెండు లక్షల నగదు ఎత్తుకెళ్లాడు: గంధం పరమేష్

తనకు ఇద్దరు ఆడపిల్లలని తన కూతురు పెళ్లి కోసం రెండు తులాల బంగారం, రెండు లక్షల నగదు 15 తులాల పట్టీలు బీరువాలో పెట్టామన్నారు. తమను చంపుతారనే భయంతో పరుగులు తీశామన్నారు. అందులో ఉన్న డబ్బులు బంగారం పట్టీలు కనబడటం లేదని పరమేష్ తెలిపాడు. ఇల్లు మొత్తం ధ్వంసం చేయడం వల్ల కట్టు బట్టలతో ఉన్నామని బోరుమన్నాడు.

రూ.60 వేల నగదు రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారు: గంధం కుమారస్వామి

తాము దాచుకున్న 60 వేల నగదు, రెండు తులాల బంగారం, 20 తులాల వెండి గొలుసులు బీరువాలో పెట్టామని, కత్తులు గొడ్డళ్లతో వస్తున్నారని పరుగులు తీశామన్నారు. తను తన భార్య ఒక్క కూతురు ప్రాణాలు కాపాడుకునేందుకు ఇంటి తాళాలు వేయకుండానే వెళ్ళిపోయామన్నారు. ఇంట్లో ప్రవేశించి బీరువా, టీవీ మంచాలు. సామాను. వంట సామాగ్రి బోళ్ళు మొత్తం ధ్వంసం చేసి. బియ్యాన్ని సెప్టిక్ ట్యాంక్‌లో పోశారని, తాము కట్టుబట్టలతో ఉన్నామని బోరుమన్నాడు. తన చిన్నమ్మ సవతి తల్లి కొడుకు అయినప్పటికీ ఇద్దరిని చాలా మంచిగా చూసుకున్నామన్నారు. ఆస్తి తగాదాతోనే ఈ గొడవలు జరిగినట్లు తెలిపారు.

పోలీసుల రంగ ప్రవేశం

బుద్ధారంలో జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు బుధవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయటపడ్డ వస్తువులను. క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులకు తగిన న్యాయం చేస్తామని, దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

18న క్వార్టర్ల కౌన్సిలింగ్

ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి

నవతెలంగాణ -కోల్ బెల్ట్:

ఈనెల 18న భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న 169 క్వార్టర్లకు బెటర్మెంట్ కౌన్సిలింగ్ నిర్వహించబడునని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ప్రస్తుతం 5423 ఉద్యోగులకు 4,751 క్వార్టర్లు ఉన్నాయని, 133 క్వార్టర్లను కార్పొరేట్ ఆమోదంతో అద్దె ప్రాతిపదికన ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందని, మిగతా 1099 మంది సింగరేణి ఉద్యోగులకు హెచ్ఆర్ఏ చెల్లించడం జరుగుతుందని, వారికి కూడా వసతి సౌకర్యం కల్పించాలని యాజమాన్యం యోచిస్తున్నదని తెలిపారు. బెటర్మెంట్, కౌన్సెలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి అపోహలకు తావు లేదని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవీంద్ర, డీజీఎం సివిల్ రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు మోట పలుకుల రమేశ్, రామ్ చందర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య పసునూటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా



నవతెలంగాణ-జనగామ

ఎంసీహెచ్ ఆసుపత్రి, వైద్య కళాశాల సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆస్పత్రిలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్ కార్మికుల వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌కు అందజేశారు. స్పందించిన కలెక్టర్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావుతో మాట్లాడి వారంరోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షంలో సంబంధిత కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ హాస్పిటల్, మెడికల్ కాలేజీ సిబ్బందికి 7 నెలల నుండి వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. వేతనాలు సక్రమంగా చెల్లించని ఆల్ గ్లోబల్ సర్వీస్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సిబ్బందికి యూనిఫామ్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిఎచ్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ సిబ్బంది రేష్మ, రామ్ దయాకర్, రఘు గోపాల్, సంపత్, భారతి, సిద్ధులు, కర్ణాకర్, అజయ్, యాదగిరి, గణేష్, రాము, ప్రశాంత్, శ్రీనాథ్, క్రాంతి, కళ్యాణి, రజిత, అఖిల, నాగమణి, అనిత, సందీప్, దేవేంద్ర, సుగుణమ్మ, స్వాతి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చేందుకు చర్యలు : కమిషనర్



నవతెలంగాణ-జనగామ

జనగామపట్టణంలోని రోడ్ల గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బస్టాండుకు అతి సమీపంలో ఉన్న మిషన్ కాంపౌండ్ లో రోడ్లు లేక గత రెండునెలలుగా సైడ్ డ్రైనేజీలోని చెత్తను తొలగించకఅవస్థ పడుతున్న కాలనీవాసుల ఫిర్యాదు మేరకు మంగళవారం కమిషనర్ 2వ వార్డులోని మిషన్ కాంపౌండ్ లో పర్యటించి పరిశీలించారు. కాలనీలో అధ్వానంగా ఉన్నరోడ్లను, గత రెండు నెలలుగా చెత్త తొలగించని సైడ్ డ్రైనేజీలను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ కాంపౌండ్ లోని అధ్వాన్న పరిస్థితిని కాలనీవాసులు సిహెచ్ సంజీవరెడ్డి, అవిలయ్య, భాస్కర్, బ్లెస్సింగ్‌టన్, ఆంజనేయులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లలోని గుంతలను పూడ్చేందుకు మొరం మట్టి పోయిస్తామన్నారు. అలాగే ఎప్పటికప్పుడు సైడ్ డ్రైనేజీ లోని చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపడతామన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-జఫర్‌గడ్

పెండింగ్ లో ఉన్న కరువు భత్యములను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పిఆర్టీయూ, డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు సీతారామయ్యసురేష్ మాట్లాడుతూ 2022 నుండి ఉద్యోగ-ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన కరువు భత్యంలను ఇవ్వకుండా గత ప్రభుత్వం,మరియు ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఉద్యోగులు, వారి కుటుంబాలు ప్రజలుకారనే ధోరణిలో ఉన్నాయని వారు విమర్శించారు. ఇప్పటీ వరకు ఇవ్వాల్సిన 5డీఏలను ఏకమొత్తంగా చెల్లించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మాధవరావు, ఆరోగ్యరెడ్డి, సంపత్ కుమార్, రవీందర్ రెడ్డి, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పెండింగ్‌లో ఉన్న కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యం అధ్యాపకులతో కలిసి బుధవారం రోడ్డెక్కారు. డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అఖిల పక్ష విద్యార్థి సంఘాలు, అధ్యాపకులు కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాల విద్యార్థుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైవిద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో విద్యాజ్యోతి డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ థామస్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ జీ. వేణు అన్నారు. జాగతి పోలీస్ కళా బృందం, వరంగల్ సీపీ ఆదేశాల మేరకు మండలంలోని తాటికొండలో పోలీస్ జాగృతి కళాబృందంచే ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని యువకులు మత్తు పదార్థాల బారిన పడవద్దని అన్నారు. కొత్తచట్టాలను వివరించారు. గ్రామాల్లో గంజాయి, అమ్మినా, సేవించిన 8712584473 నెంబరుకు సమాచారమివ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. సైబర్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే 1930 లేదా100 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తే సాయం చేస్తామని అన్నారు. మూఢనమ్మకాలపై మ్యాజిక్ షో నిర్వహించి, సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాబందం ఇన్చార్జి నాగమణి, ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలు విడుదల

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నెలో గోనె చెరువులో చేపపిల్లలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు యాట రామచంద్రయ్య, పిట్టల ఇస్తారి, యాట ప్రభాకర్ , భాస్కర్, తేలు శ్రీనివాస్, కనకయ్య, నారాయణ, వెంకటయ్య, తేలు కిష్టయ్య , వెంకటయ్య, కిష్టయ్య, పిట్టల శివ, పసుల సురేష్, పసుల సతీష్‌లు పాల్గొన్నారు.

దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో గ్లామర్ బైక్ దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి లో స్పెండర్ బైక్ని ఆరు నెలల క్రితం దొంగతనం చేసిన తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం టీమోలు గ్రామానికి చెందిన దొండపాటి చందు అలియాస్ గంగరాజు అనే వ్యక్తిని బుధవారం కొడకండ్ల ఎస్సై రాజు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కవచంగా కాటమయ్య సేఫ్టీ కిట్లు : ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-జనగామ

గీత కార్మికులు తాటిచెట్లపై నుండి జారిపడినా మరణించకుండా రక్షణ కవచంగా కాటమయ్య సేఫ్టీ కిట్టు ఉపయోగపడుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదిగా కాటమయ్య రక్షణ సేఫ్టీమోకులు గ్రామాల నుండి వచ్చిన కల్లుగీత కార్మికులకు అందజేయడం జరిగింది. వారితోపాటు జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ ఎక్సైజ్ సీఐ ప్రభావతి, ఎస్సై రాధిక, జనార్ధన్, జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య ఆధ్వర్యంలో ట్రేనర్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గీత కార్మికులు తాటి చెట్ల నుండి జారిపడినా మరణించకుండా కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్టు బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, మార్కా ఉపేందర్ బుర్ర ఆంజనేయులు ఎక్సైజ్ కానిస్టేబుల్ బీసి వెల్ఫేర్ సిబ్బంది గ్రామాల నుండి వచ్చిన టిసిఎస్ అధ్యక్షులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం

- సన్న వడ్లకు ఎంఎస్‌పీతో పాటు రూ.500 బోనస్
- రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం



నవతెలంగాణ-లింగాలఘణపురం

రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500లు బోనస్ ప్రకటించిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం మండలంలోని వనపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు రూ.500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం రూ. 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డురకం, సన్నరకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యంఅమ్మిన రైతులకు రెండు, మూడు రోజుల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్‌షాప్‌ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు.

అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే రూ.18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో రూ.12వేలకోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీచేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐకేపీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంకావాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని బొమ్మర గ్రామంలో శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు సోమసత్యం అధ్యక్షత వహించగా శాఖ మహాసభల సూచికగా సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలియజేశారు. సీపీఐ(ఎం) పార్టీ ధనికుల పార్టీ కాదని అట్టడుగు వర్గాల పేద ప్రజల , కార్మికుల శ్రామికుల పార్టీ అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీలేదని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాద విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా పోరాటాలకు సిద్ధమయ్యే సమయం ఆసన్నమైందని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంకావాలన్నారు . కేంద్ర రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై యువకులు, కార్మికులు , కర్షకులు సమర శీల పోరాటాలలో ముందు ఉండాలన్నారు. దేశంలో నేడు మతతత్వం పెచ్చరిల్లి పోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం పరిపాలన కార్యక్రమాల్లో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ ఎదుగుదలకు, నిర్మాణంలోను కార్యకర్తలు తోడ్పడాలని వారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకు లు మాసంపల్లి నాగయ్య, ఒగ్గుల కొమురయ్య, ఏనుగ తల సోమన్న, దండబో యిన కొమురయ్య, గుర్రం మల్లేష్, మాను పాటి జంపయ్య, మద్ద రాజు రజిత, చినూరి యాదమ్మ, గుర్రం కుమార్, ఒగ్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మెర నూతన శాఖ కార్యదర్శిగా సోమసత్యం

పాలకుర్తి మండలంలోని బొమ్మర గ్రామ శాఖ మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఎం శాఖ కార్యదర్శిగా సోమసత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మర గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు.

రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్

నవతెలంగాణ-జనగామ

రైతుపండించిన ప్రతి ధాన్యం గింజలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెంబర్తి,గానుగుపహాడ్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగాం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతీఒక్కటి నెరవేర్చేందుకు చర్యలుతీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పిఏసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, చిటకోడూర్ పిఏసిఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శిలం కొండల్ రెడ్డి, బస్సీ నాయక్, కమలాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ రాములు, నరసింహారెడ్డి,మారబోయిన ప్రకాష్,ఆనంద్,గోనేల మల్లేష్,ఆంజనేయులు బండ సిద్ధప్ప,రెడ్డబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



'శ్రీ అరబిందో'పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి



నవతెలంగాణ-జనగామ

విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న జనగామ పట్టణ గ్రామంలోని జనగామ పట్టణంలోని శ్రీ అరోబిందో పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్లో విద్యార్థుల తల్లి కవితతో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యా శాఖ అధికారులను వెంటనే వెళ్ళి విచారణ జరిపి సమస్యపరిష్కారం చూపాలని, పోలీస్ అధికారులకు కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండల విద్యాధికారి రాజేందర్ వచ్చివిచారణ జరపగా టిసి వెంటనే ఇస్తాంఅని యాజమాన్యం చెప్పారు.ఈ సందర్భంగా ధర్మ భిక్షం మాట్లాడు తూ గత సంవత్సరంలో 5, 2 తరగతి చదివిన శేశంత్, రిశంత్ విద్యార్థులు పాఠశాలలో అధిక ఫీజులు కట్టలేక వేరే పాఠశాలకు వెళ్తే జనగామ పట్టణంలోని శ్రీ అరబిందో పాఠశాల యాజమాన్యం టి సి ఇవ్వకుండా తల్లిదండ్రులను, విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గత సంవత్సరం పూర్తి ఫీజు చెల్లించిన ఎలాంటి బకాయిలు లేకున్నా ప్రస్తుత సంవత్సరం పాఠశాలలో చదవకపోయినా జూలై నుండి అక్టోబర్ వరకు ఫీజులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారన్నారు. లేకుంటే తీసి ఇవ్వమని చెప్తున్నారని అన్నారు. విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, నాయకులు ఆర్య మానస, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా ఇందిరమ్మ కమిటీలను ఎన్నుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాల్లో ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల ద్వారా ఎన్నుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్, నాగిరెడ్డి లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసే గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా ఉండాలని అన్నారు. గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ కమిటీలు అంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమా లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోకొరెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు దొంతమల్ల గణేష్, కారుపోతుల వేణు, సైదులు, రవి మహేందర్ నాయక్, శోభన్, కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌నాయక్, సురేష్, ఎడవల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డి. రాము



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని విద్యాశాఖ జిల్లా అధికారి డి.రాము అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరుపట్టికతోపాటుగా, సంబధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా అన్నిరకాల రికార్డులను కలిగి ఉండాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మండలానికి నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు నియామక పత్రాల్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల అధికారి కొమురయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్,ఎమ్మార్సీ సిబ్బందిగిరి,రమేష్, లవన్, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని 174 సర్వే నంబర్‌లో వేసుకున్న గుడిసెవాసులతో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీలు అమలు చేయడం లేదని పేద ప్రజలను దోచి బడ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్తున్నాడని ప్రజల మీద ధరలు భారాలు వేస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రేవంత్‌రెడ్డి, ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్, జేరిపోతుల రవి, గోలకొండ బాబు, కుడుదుల సిద్దయ్య , గోలకొండ రాజయ్య మానుపాటి రమేష్ అముర రాజయ్య మానుపాటి నరసింహులు, అబ్బసానిమల్లయ్య, సుంచు కిష్టయ్య, బూరెల దుర్గమ్మ బెల్లం కొండ శ్వేత, పయ్యావుల శ్రీలత, కడప లక్ష్మీ, జేరిపోతుల ఇంద్ర, బైరగోని జయమ్మ, దొమ్మాట శ్రీలత, బాదం రేణుక, మోత్కూరు ఎల్లమ్మ, బాదం ఎల్ల మ్మ అమర పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత బోనాల ఉత్సవాలు



నవతెలంగాణ-జనగామ

గడపగడప ఇంతింత సల్లంగుండాలి... అమ్మ దీవించు అంటూ జనగామ పట్టణ ప్రజలు ఇంటింటా బోనం ఎత్తారు. దుర్గామాత ఉత్సవాలలో భాగంగా బుధవారం జనగామ పట్టణంలోని ప్రజలందరూ ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ముందుగా ప్రూ పార్క్ నుంచి ఘటంకొండ నైవేద్య బోనంతో కలిసి వేలాదిగా మహిళలు బోనం ఎత్తుకొని డప్పు సప్పులతో ఆటపాటలతో ఆర్టీసీ చౌరస్తా మీదుగా బతుకమ్మ కుంటాలోని దుర్గామాత ఆలయం వరకు చేరుకున్నారు.

ఈ ఉత్సవాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామాలలో త్రాగునీటి నాణ్యత పట్ల వాటర్ మెన్ లు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు నాణ్యమైన నీటిని అందించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న వాటర్ మెన్ లకు నీటి సరఫరా సందర్భంగా అవలంబించే విధానాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కోసం ఉపయోగించే హ్యాండ్ పంపుల మరమ్మతుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగిఉండాలని సూచించారు. హ్యాండ్ పంపులో వస్తువులను బిగించే విధానాన్ని వివరించారు. గ్రామపంచాయతీలకు సరఫరా చేసే సింగిల్ ఫేస్, త్రి ఫేస్ పంపుసెట్ల మీటర్లతోపాటు వైరు ఫీజు తదితరవాటిని ఎలా మరమ్మత్తు చేయాలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, తాగునీటి సరఫరా కోసం ఉపయోగించే పరికరాల పట్ల సంసిద్ధులు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, డి ఈ సంధ్య, ఎంపీడీవో రాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, ఎంపీఓ రవీందర్‌తో పాటు వాటర్ మెన్ లు పాల్గొన్నారు.

లింగాలగణపురం : గ్రామాల్లో మంచినీటి సరఫరా చేయడంలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టేందుకు ఈ శిక్షణ అని డిపిఓ స్వరూప అన్నారు. బుధవారం మండలంలోని 21 గ్రామపంచాయతీలో గల గ్రామ మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ శాఖ ద్వారా బండ్లగూడెంలోని రైతువేదికలో మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరాన్ని డిపిఓ స్వరూప ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎంపీఓ రఘురామకృష్ణ, మిషన్ భగీరథ ఏఈ రోహిణి గ్రామాల్లో మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ వీరాచల జిడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయం డిపిఓ స్వరూప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇందిరమ్మ కమిటీల్లో సీనియర్లకు దక్కని అవకాశం

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కాకుండా కొత్తగా పార్టీలో వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ జెడ్పీటీసీ పట్టాపూరి సదయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో పాత వారికి కాకుండా పార్టీ మారి వచ్చిన కొత్తవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సమావేశంలో రడపాక రాజ్‌కుమార్, ఎండి ముఖ్తార్ ఆలీ, ఉల్లి శివరాజ్ , మాజీ ఉపసర్పంచ్ నంచర్ల లత, యాదగిరి, మర్రి రమేష్, బానోతు లచ్చిరాం నాయక్, బానోతు బిక్షపతి, నీలం రాజయ్య, సముద్రాల సత్యనారాయణ నీలం రమేష్, రడపాక దానియేలు, నీలం శేఖర్,కందిక అఖిల్,ఇల్లెందులో అశోక్, దాట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికులకు రక్షణ సేఫ్టీ కిట్స్ పంపిణీ..
ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గౌడ సంఘం కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్స్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది గౌడ కార్మికులు తాటి చెట్టు ఎక్కే క్రమంలో వారి ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వాలకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కార్మికులకు రూ.13,000 వేలు విలుగల కిట్స్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గీత కార్మికులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘం కల్లుగీత కార్మికులకు 104 మందికి సేఫ్టీ కిట్స్‌ను పంపిణీ చేశారు. అదేవిధంగా కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు పలు జాగ్రత్తలను వహించాలని అలాగే వారి యొక్క రక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి బృహత్తరమైన కార్యక్రమానికి నాంది పలికినందుకు రాష్ట్ర కల్లుగీత కార్మికులు గౌడ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, గుడూరు మండలం ప్రెసిడెంట్ చిట్టెం వెంకన్న, కేసముద్రం పీఏసీఎస్ డైరెక్టర్ అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు కేసముద్రం బండారు వెంకన్న, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, ఎక్సైజ్ శాఖ, సూపరింటెండెంట్ కిరణ్‌లు పాల్గొన్నారు.

తాళ్లపూసలపల్లి రైల్వే స్టేషన్‌లో సింగరేణి పుష్‌పుల్ ప్యాసింజర్ రైళ్లను ఆపాలి
సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్‌మాస్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్‌లో పలు రకాల ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని సీపీఐ(ఎం) పార్టీ గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో తాళ్లపూసలపల్లి స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కరోనా సమయంలో రైళ్లను నిలుపుదల చేసి తాళ్లపూసలపెల్లి రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ నిలుపుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తలపూసలపెల్లి రైల్వేస్టేషన్‌కు 20 ప్రాంతాల నుంచి ప్రయాణికులు వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం హైదరాబాదు, విజయవాడకు రోజువారీగా ప్రయాణిస్తారని తెలిపారు. తక్షణమే గతంలో ఆల్టింగ్ ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరారు. ఈప్రాంత ప్రజా ప్రతినిధులైన ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే బానోతు మురళీనాయక్‌లు ప్రత్యేక దృష్టి పెట్టి ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. లేనిఎడల అన్ని ప్రాంతాల రైతాంగంతో చట్ట పరిధిలో రైల్‌రోకో చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాద శ్రీనివాస్ గౌడ్, తులసి, మొగ్గ, రాజశేఖర్ మండల భిక్షపతి పొన్నాల ఉపేందర్, తులసీ, మొగ్గ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం యూటీఎఫ్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం యూటీఎఫ్‌తోనే సాధ్యమని టీఎస్ యూటీఎఫ్ డోర్నకల్ మండలం అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్‌లు అన్నారు. బుధవారం విద్యా వనరుల కేంద్రంలో 2024-డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయుల చేరికల సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు టీఎస్ యూటీఎఫ్ అండగా ఉంటుందన్నారు రానున్న రోజుల్లో పీఆర్సీ కోసం టీఎస్ యూటీఎఫ్ పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలన్నారు ప్రభుత్వం ఐదు డీఏలను వెంటనే మం జూరు చేయాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ జి.వివేక్, జిల్లా కమిటీ నాయకులు సాహెబలి, శంకర్, మండల ఉపాధ్యక్షులు, అమీన్, సీతారాములు, రాములు, బట్టు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం గ్రామసభ నిర్వహించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి
ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను వేసేటప్పుడు ఆగ్రామ వాసులతో గ్రామసభ నిర్వహించి కమిటీలను రిజర్వేషన్ ప్రకారం ఏర్పాటు చేసి కలెక్టర్లకు పంపించాలని ఇందుకు భిన్నంగా నిర్ణయించకూడదని తొర్రూర్ మండల భారత రాష్ట్ర సమితి మంగళవారం తొర్రూర్ ఎంపీడీవోని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మాజీ మండల ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు అంకుష్, సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు, లెగల వెంకట్ రెడ్డి, మాచర్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, మండల నాయకులు పెద్ద బోయిన రామ్మూర్తి, చెట్టుపల్లి సోమయ్య కొండ వెంకన్న, బుర్రి మురళి, బోలగాని వెంకన్న, రాష్ట్ర విద్యార్థి నాయకుడు రాజ్ కుమార్, ధర్మారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంట క్షేత్రాల పరిశీలన
రైతులకు సూచనలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని చిన్న ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కోబల్‌తండా, కేశవపట్నం గ్రామాలలో బుధవారం మహబూబాబాద్ సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, గూడూరు వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్‌లు పలు పంట క్షేత్రాలను పరిశీలించారు పత్తి, వరి, మిర్చి తోటలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిర్చి పంటల్లో పైన ముడత కింద ముడత వచ్చే అవకాశాలు ఉన్నందున జిగురు పూసిన పసుపు రంగు అట్టలు ఎకరాకు 30 అమర్చుకోవాలని సూచించారు. ముడత నివారణకు పిస్తోనిల్ లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈసమయంలో ఎరువులు మోతాదుకు మించి వాడకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ (కాకతీయ ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్(టీపీసీఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు సంకె పల్లి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానిక సాయిదత్త ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహబూబాబాద్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బానోత్ మంగీలాల్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సంకె పల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా రూ.వందల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించనందువలన ప్రైవేట్ డిగ్రీ , పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురై కళాశాలాల నిర్వహణ బహుళ సమస్య గా మారిందన్నారు. దీనివల్ల అధ్యాపకులకు సరియైన సమయానికి వేతనాలు ఇవ్వక పోవడం, భవనాల అద్దె చెల్లించకపోవడం విద్యార్థుల ధృవపత్రాలు ఇవ్వక పోవటం వంటి పరిస్థితులు ఏర్పడి మొత్తం వ్యవస్థ చిన్న భిన్నం అయిందని తెలిపారు. కాబట్టి సమస్యల మీద అవగాహన కలిగి, ప్రజా క్షేత్రంలో తిరిగిన వ్యక్తి ముఖ్య మంత్రి కావడం వల్ల రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే బకాయిలు విడుదల చేసి సమస్యను పరి ష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్య దర్శి నీలం వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి మారం శ్రీని వాస రెడ్డి, కమిటీ సభ్యులు కిషన్, శివ, రాజిరెడ్డి, వీరన్న, ప్రసాద్ సుధారాణి, పావని, రజిత, రమ్యలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలో ప్రాధాన్యత ఇవ్వాలి
కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, నిర్మాణ కమిటీల ఏర్పాటులో వార్డ్ కౌన్సిలర్లు సూచించిన వ్యక్తులను కమిటీ సభ్యులుగా చేర్చాలని, వార్డు కౌన్సిలర్‌లను ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్లు గా నియమించాలని కోరుతూ బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్నతో పాటుగా బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు మారినేని శ్రీదేవి, రఘు, గోగుల అనురాధ, రాజు, ఎండి.ఫరీదా ఖలీల్, దాసరి హర్షిక, రాజేష్, సుజాత, స్వాతి, యాల్ల పుష్పలత, బండి ఇందిరా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు లేని రైతులందరికీ రుణమాఫీ చేయాలి



మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేత..

నవతెలంగాణ-బయ్యారం:

గతంలో ఏజెన్సీ ప్రాంతంలో మాన్యువల్ పహాణీలతో రుణాలు పొందిన గిరిజన, గిరిజనేతర రైతులందరికీ రుణమాఫీ చేయాలనీ బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావును వారి క్యాంపు కార్యాలయంలో కలిసి బుధవారం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉండబడే రైతులకు పట్టాలు లేక రెన్యూవల్ చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని, పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. ఈవిషయాల పై మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను, ఇతర కారుణలతో రుణమాఫీ కాని రైతుల డేటాను తమకు సమర్పించాలని కోరారు. రుణమాఫీకి సంబంధించి మొదటి ప్రాధాన్యత సంఘాలకే ఇస్తామని దాంతో సంఘాల బలోపేతం అవ్వడానికి అవకాశం ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బయ్యారం సంఘ పరిధిలో భూమి ఉండి పట్టాలు లేని రైతులు దాదాపు 700 నుండి 1000 మంది రైతులు రుణాలు పొందారని, వీరికి పట్టా పాస్ పుస్తకాలు లేవు కాబట్టి వీరందరి డేటాను సేకరించడానికి స్థానిక రైతులు సహకరించాలని సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సొసైటీ చైర్మన్లు, సీఈఓలకు ముఖ్యంగా సంఘంలో మాన్యువల్ పహాణీలతో రుణాలు పొంది పట్టా పాస్ పుస్తకాలు లేని రైతుల డేటాను తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, కొమ్మనపెల్లి సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు, రఘునాథపల్లి సొసైటీ చైర్మన్ రఘురామ్, వెంకటాపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సీఎం కప్ టార్చ్ ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత, యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్యలు స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్-2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈటార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకా శమన్నారు. ఈకార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్‌పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) ఎజెండా..

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మానుకోట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ(ఎం) పార్టీకి ఉన్న ఏకైక ఎజెండా అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య అన్నారు, బుధవారం మానుకోట పట్టణంలోని 14వ వార్డులోని సుందరయ్య నగర్ కాలనీ సీపీఐ(ఎం) శాఖ 11వ మహాసభ నిర్వహించారు. ఈమహాసభకు సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి గుగులోత్ చిన్న రాములు అధ్యక్షత వహించగా సూర్ణపు సోమ య్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలు అనేక సమస్యలతో సతమ తమవుతున్నారని, ప్రభుత్వాలు కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేవని ధ్వజమెత్తారు. పేదల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు అగ్రభాగంలో ఉండా పోరాడాలని కోరారు. 14 వార్డులో సైడ్ కాలువ లేక, సీసీ రోడ్లు లేక ప్రజలు అనేటి ఇబ్బందులు పడుతున్నారని, చిన్న వర్షం వచ్చిన రోడ్లు మొత్తం బురదమయంగా ఉన్నాయన్నారు, రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ ప్రాంతంలో అనేక మంది పోరాట ఫలితమే పేదలకు ఉండటానికి ఇంటి స్థలం దక్కిందన్నారు, ఈ పోరాటంలో అమరులైన వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు పోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, పార్టీ పట్టణ కార్యదర్శి భానూత్ సీతారాంనాయక్, సీపీఐ(ఎం) శాఖ నిర్మాణ బాధ్యులు చీపిరి యాకయ్య, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, డి.హేమానాయక్‌లు పాల్గొని ప్రసంగించారు. శాఖ నూతన కమిటీ మహాసభ అనంతరం సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శిగా రేఖ దేవేందర్‌ను, సహాయ కార్యదర్శిగా బెల్లి రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) పార్టీ అరుణ పథకాన్ని సీపీఐ(ఎం)పార్టీ సీనియర్ సభ్యులు రేఖ సోమయ్య జెండా ఎగుర చేశారు.

మహిళల హక్కుల సాధన కై ఉద్యమిద్దాం..

అక్టోబర్ 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల

నవతెలంగాణ-తొర్రూరు



దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, మహిళలను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు రూ.2500 నగదు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అక్టోబర్ 21, 22, 23వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈమహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం పున:ప్రతిష్టాపన వేడుకలు

ఎమ్మెల్యే కోరం దంపతుల ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శ్రీవేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం వేద పండితుల మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులు, ఆలయ పునర్నిర్మాణానికి, ధ్వజస్తంభంకు సుమారుగా రూ.కోటిన్నర విరాళం ఇచ్చిన ఎన్ఆర్ఐకి చెందిన దాతలు పులి గోపాల్‌రెడ్డి-ప్రమీల దంపతులు పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్టాపన భక్తి శ్రద్ధలతో, అర్చకుల వేదమంత్రాలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవతో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో ఆర్.సమత, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ ఆలయ మాజీ కమిటీ చైర్మన్‌లు భూక్య కస్నా నాయక్, బానోతు అమర్‌చంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎం.వెంకట్‌లాల్, జి.లక్ష్మణ్ నాయక్, జి.వెంకటరెడ్డి, ప్రముఖులు రమేష్‌బాబు, పి.కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి
ఎమ్మెల్యే కనకయ్య కు సీపీఐ(ఎం) మండల కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-గార్ల:



రాజకీయాలకు అతీతంగా సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కమిటీలు వేస్తామని చెప్పారని ఆదిశగా మండలంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెల్లడించిన ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ సర్పంచ్ లేదా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చైర్మన్‌గా ఉంటారని, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఇద్దరు, ముగ్గురు పురుషులు సభ్యులుగా ఉంటారని విధి విధానాలు పొందుపరిచారని చెప్పారు. గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక్కరూ, ఎస్సీ, ఎస్టీల సామాజిక వర్గానికి చెందిన ఒక్కొక్కరు చొప్పున సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిందని ఈ కమిటీకి పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు మాత్రం ఇష్టం వచ్చిన రీతిలో మిగతా రాజకీయ పార్టీల సభ్యులను చేర్చుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు, కార్యకర్తలను మాత్రమే కమిటీలుగా వేసుకొని స్థానిక ఎమ్మెల్యే అనుమతికి పేర్లు అందజేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కనకయ్య, స్థానిక నాయకులు దృష్టి సారించి ఇందిరమ్మ కమిటీలు నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీలకతీతంగా అందరికీ న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-మరిపెడ



వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకోవడానికి మాన వత్వంతో మానవసేవే మాధవ సేవచే యాలని బాడావో బంజారాబడావా, బంజార ఫోజేర్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ భూక్య లాజరస్ లాల్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సీతారాం తండా ముంపు బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ ప్రాంతంతో గత 25 ఏళ్లగా సంబంధాలు ఉన్నాయని, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర గతంలో యాక్సి డెంట్ జరిగిన సందర్భంలో నేను ఒకడిని ఉన్నానన్నారు. అంతేగాక వరద ప్రమాదంలో తండ్రి బిడ్డ ఇద్దరు కొట్టుకుపోవడం హృదయం చలించిపోయిందన్నారు. ఆలస్యమైన సరే ఈ ప్రాంత ప్రజలను కలుసుకొని వారికి ఎంతో కొంత సహాయపడాలని ఉద్దేశంతో సీతారాంతండా రావడం జరిగిందన్నారు. సర్వసం కోల్పోయి ఇబ్బందులు పడ్డ వారిని ప్రభుత్వాలు సాయం చేస్తున్న వారి ముఖంలో ఆనందంలేకుండా పోయిందన్నారు. వరద తాకిడికి భయపడిన వారు ఇంకా భయం గుప్పెట్ల నుండి నుండి బయట పడలేకపోతున్నారని తెలిపారు. అందరూ ధైర్యంతో ఉండాలని అన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో తండాధర్మారం మాజీ సర్పంచ్ గుగులోత్ లక్ష్మీ లక్పతి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా లచ్చన్న, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్, ప్రేమ్ సాగర్ సింగ్, మేనేజర్ సోలోమోన్, సంస్థ ప్రతినిధులు రామాచారి, భూక్య మన్సూర్ నాయక్, బాలరాజు, సందీప్, సుధాకర్, శంకర్, కిరణ్, సంగీత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఉపేందర్, తండావాసులు ఉన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తొర్రూరు, పెద్ద వంగర మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ శాఖ ఏఈ పి.వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మిషన్ భగీరథ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు నీటి సరఫరాపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నీటి సరఫరా చేసేందుకు గ్రామానికి ఒకరు చొప్పున ఎంపిక చేసి చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాలలో నాణ్యమైన నీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ యాకుబ్ పాషా, ల్యాబ్ టెక్నీషియన్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్..
విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-మరిపెడ

ఉమ్మడి వీరారం గ్రామపంచాయతీలో గత మూడు రోజులపాటు కోలాహలంగా ఎంతో ఉత్సాహంగా సాగిన ఉమ్మడి వీరారం క్రికెట్ లీగ్ అందరి సహకారంతో మంగళవారం ముగిసింది. విజయదశమిని పురస్కరించుకొని దాతల సహకారంతో యువకుల కేరింతలతో గ్రామాల్లోని చిన్న పెద్ద అంతా కలిసి సంయుక్తంగా ఈ టోర్నీని విజయవంతం చేశారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పొందగా ఓడిన జట్లు క్రీడా స్ఫూర్తిని చాటాయి. పండగ అంటేనే గ్రామాల్లో ఎంతో సందడిగా ఉంటుందని ప్రతి ఇంట్లో దూర ప్రాంతాల నుండి వచ్చిన కూతుర్లు, కొడుకులు అంతా కలిసి ఒకటిగా చేరి సరదాగా పండుగ జరుపుకుంటారు. అలాంటి తరుణంలో ఒక పిలుపు మేరకే క్రికెట్ నిర్వహిస్తున్నామని చెప్పంగానే వచ్చిన గ్రామ ప్రజలు, యువకులు అంతా హాజరై టోర్నీలో భాగస్వామ్యం అయినందుకు సంతోషించారు.. ప్రతి ఏటా ఈ క్రీడా స్ఫూర్తి గ్రామ యువత ఐక్యత తీసుకోని కొనసాగాలని ఇంతటి టోర్నీ విజయానికి యువకులందరికి స్పాన్సర్ గా నిలిచిన జరుపుల విజయ్ నాయక్, అజ్మీర భవసింగ్, బానోతు సురేష్, గుగులోతూ సోమ వారికిప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా టోర్నీ అనగానే యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ నింపేందుకు నగదు బహుమతులు స్పాన్సర్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు బానోత్ మహేష్, భూక్య మంగీలాల్ గూగులోతూ నరసింహ, బాణోత్ ప్రసాద్, గూగులోతు కళ్యాణ్, చరణ్, మదు, నవీన్, ఉదయ్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి నివారణ మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



చేతికి అంది వచ్చిన కొడుకు చిన్న చిన్న కారణాలతో పురుగుల మందు సేవించి మృతి చెంది తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చిన వరుస సంఘటనలు మండల కేంద్రంలో చోటుచేసుకోని పలువురు తల్లిదండ్రులకు మనోవేదనను మిగుల్చుతున్నాయి . వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహనం కొనివ్వలేదని పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివారాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన కాడబోయిన శ్రీను రెండవ కుమారుడు కాడబోయిన కుమార్(25) గత కొద్ది రోజులుగా ద్విచక్ర వాహనం కొనివ్వమని అడుగుతుంటే కొనివ్వనందుకు మనస్థాపానికి గురై సోమవారం ఊరు చివరన స్మశాన వాటిక వద్ద గడ్డి నివారణ మందు సేవించి తన అన్నకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని మహబూబాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్-ములుగు
గురువారం అక్టోబర్17, 2024



నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు

-పట్టించుకోని ఫర్టిలైజర్ షాపు ఓనర్

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని రోళ్లకల్లు శివారు చెరువు ముందు తండా, కంబాలకుంట తండా, చౌటపల్లి కి చెందిన కొంతమంది రైతులు నకిలీ వరి సీడ్ తీసుకొని మోసపోయారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలోని ధరణి ఫర్టిలైజర్ షాపు యజమాని రాజు అమాయకులైన గిరిజనులకు వరి గంటలు వేయని విత్తనాలను సరఫరా చేశాడు. హర్యానా రాష్ట్రానికి చెందిన సూపర్ సీడ్ కంపెనీ వరి విత్తనాలను తెచ్చి అధిక ధరలకు విక్రయించాడు. రైతులు పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసి పంట చేతికి వస్తుందన్న సమయంలో వరి గంటలు వేయకపోవడంతో లబోదిబో అని మొ త్తుకుంటున్నారు. గత 20రోజుల నుంచి ధరణి ఫర్టిలైజర్ షాపు యజమాని రాజు వద్దకు వెళ్లి అడిగితే ఏమాత్రం పట్టించుకోవడం లేదని, 30ఎకరాల వరకు వరి పంట నష్టపోయామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు ముందు తండాలో రైతులు లూనావత్ యశోద, లూనావత్ వీరన్న, లూనావత్ రాములు, లూనావత్ హరిలాల్, బానోతు కసరతో పాటు చౌటపల్లిలో మరికొంత మంది రైతులు ఈ నకిలీ విత్తనాలతో మోసపోయారు. కాగా చౌటపల్లికి చెందిన రైతు గుర్రం నరసయ్య (65) నకిలీ విత్తనాలు తీసుకొని పంట చేతికి అందే సమయంలో వరి గంటలు కట్టకపోవడంతో కొద్ది రోజులుగా మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో బుధవారం గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు అమ్మిన ధరణి ఫర్టిలైజర్ యజమాని రాజుపై చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులు అధికారులను రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఏవో ప్రశాంత్‌కుమార్‌ను 'నవతెలంగాణ' బుధవారం వివరణ కోరగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని, జరిగింది వాస్తవమేనని, షాపు యజమాని, కంపెనీ వాళ్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. కంపెనీ వారితో రైతులకు ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు.

-ఫర్టిలైజర్ షాపు యజమానిపై చర్యలు తీసుకోవాలి

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన రైతు గుర్రం నరసయ్య మృతికి కారణమైన ధరణి ఫర్టిలైజర్ ఓనర్ రాజుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. నరసయ్య కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా హర్యానా సీడ్ కంపెనీ, ధరణి ఫర్టిలైజర్ ఓనర్ రాజు నుంచి చెల్లించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అనుమానాస్పదంగా ఇంటర్ విద్యార్థి మృతి

నవతెలంగాణ-గీసుగొండ

తల్లిదండ్రులకు ఏకైక సంతానం ఇంటర్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థి ఫ్యానుకు ఉరివేసుకొని అనుమానాస్పదంగా మరణించిన సంఘటన మండలంలోని వంచనగిరిలో చోటు చేసుకుంది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి కర్ణాకర్ హంసా బాయి దంపతులకు నితిన్ (17) ఒక్కడే సంతానం. గత కొన్ని



నెలల క్రితం హంసా బాయి తల్లి మరణించింది. ఆమె చనిపోయిన అప్పటి నుండి నితిన్ తాత నరసింగారావు బాగోగులు చూసుకుంటూ వంచనగిరిలోనే వుంటూ సమీప గ్రామం కోనయమాకులలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో తాత నరసింగారావు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెంది అనుమస్పదంగా ఉండగా, నితిన్ మెడలో గాయాలు అయినట్టుగా ఆనవాళ్లు వుండంతో పలు అనుమానాలు వున్నాయని నితిన్ తల్లి హంసాబాయి ఫిర్యాదులో పేర్కొందని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. నితిన్ సెల్‌ఫోన్‌లో సందేశాలు చూస్తే ప్రేమ వ్యవహారమే కారణమై ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్
చేప పిల్లల పంపిణీ


నవతెలంగాణ-చెన్నారావుపేట

మత్స్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కోపాకుల చెరువులో సుమారు లక్ష చేప పిల్లలను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సంద´ర్భంగా నర్సంపేట మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. మత్స్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ముదిరాజ్ కుటుంబాలు ఆర్థికంగా అభివద్ది చెందాలనే ఉద్దేశంతో చేప పిల్లలని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బాదావత్ విజేందర్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్, గజ్జి రాజు, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కత్తి కిరణ్ గౌడ్, చెన్నారెడ్డి, బైరీ మురళి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మాజీ ఎంపిటిసి ఈర్య, మాజీ సర్పంచ్ పావని పాల్గొన్నారు.

సహ చటం సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వర్ధన్నపేట నియోజక వర్గం ఇంచార్జ్ ఎద్దు రాహుల్ మాట్లాడారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 విజయవంతంగా 7వ వసంతంలోకి అడుగుపెడుతున్నామన్నారు. ఈ



శుభ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం కార్యకర్తలందరికీ, శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవడమే మా సొసైటీ ఏజెండాగా సమాచార హక్కు రక్షణ చట్టం ముఖ్య ఉద్దేశంగా కార్యకర్తలతో అవగాహన కార్యక్రమాలను, సేవా కార్యక్రమాలు చేయడం, గర్వించదగిన విషయమన్నారు. గ్రామస్థాయిలో వరకు ప్రతి వ్యక్తికి అవగాహన పరచడమే ధ్యేయంగా సొసైటీ ముందుకెళ్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శివాజీ, దామసాని సంతోష్ కుమార్, దుబ్బర సిద్ధార్థ్, జంగ చందు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి

నవతెలంగాణ-వరంగల్

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతినిజిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ది అధికారి అద్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 17న ఉదయం 10 గంటలకు నిర్వహించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి అధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బోయ, అన్ని సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు రావాలని ఆమె పేర్కొన్నారు.

సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని దేశాయిపేటకు చెందిన సేవ వెల్ఫేర్ సొసైటీ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ మాట్లాడుతూ తమ సంస్థ ఆరవ వార్షికోత్సవంతో పాటు అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్ రక్తనిధి కేంద్రంలో 20మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పేద ప్రజల కోసం తమవంతు సామాజిక బాధ్యతగా రక్తదానం చేయడం జరిగిందన్నారు. అనంతరం రక్త దాతలకు ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశాదేవి, డాక్టర్ అభిలాష్ లు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ కోశాధికారి దూలం సందీప్ కమిటీ సభ్యులు నిఖిల్, ప్రదీప్, సుకుమార్, వినోద్ సిడబ్ల్యూసి మెంబర్ పరికి సుధాకర్, తోట రాజేశ్వర్ పాల్గొన్నారు.



యాజమాన్యం నిర్లక్ష్యంతో తీవ్ర నష్టం

బిల్ట్ కార్మికులు ఆవేదన

నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రతి కార్మికునికి రావాల్సిన పెండింగ్ వేతనాల్లోని 7లక్షల్లో5 లక్షలు నష్టపోయామని కార్మికులు ఆరోపించారు. బుధవారం కమలాపురంలో విలేకర్లతో మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు, గ్రాట్యూటీలో జరిగిన నష్టాల గురించి లేబర్ కోర్టులో కేసు నడుస్తుండగానే చర్చల పేరుతో వరంగల్ లేబర్ జాయింట్ కమిషనర్ దగ్గరకు పిలిచి ఒక్కో కార్మికునికి రూ.7లక్షలు వస్తున్నాయని చెప్పి కార్మికుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామని చెప్పి సంతకాలు చేయించారని ఆరోపించారు. కార్మిక శాఖ అధికారులు కూడా సహకరించడంతో ప్రతి కార్మికుడు రూ.5లక్షలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సెటిల్మెంట్ పూర్తి అయ్యిందంటున్న జేపీసీ నాయకులు ఏ సంవత్సరం వరకు సెటిల్‌మెంట్ చేశారో గేటు మీటింగ్ ఏర్పాటు చేసి చెప్పాలని నిలదీశారు. జేపసి నాయకులు కార్మికులకు మోసం చేయకుంటే రిటైర్డ్ కార్మిక నాయకులైన పప్పు వెంకటరెడ్డి, దంతులూరి రాజుతో ఎందుకు సంతకాలు చేపించారో సమాదానం చెప్పాలని, లేని పక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకు దశల వారీ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కార్మికులు గులగట్టు విజయరావు, గూడ యాదగిరి, ముత్తినేని వెంకటేశ్వర్లు, బత్తుల వెంకట నారాయణలు పాల్గొన్నారు.



జేపీసీ నాయకులు రామచందర్, వింజమూరి రవిమూర్తి వరంగల్ లేబర్ జాయింట్ కమిషనర్ వద్దకు వచ్చి 38మందికి రూ.7లక్షలు ఇస్తే మిగిలిన 650మంది కార్మికులకు కూడా ఇవ్వాల్సి వస్తుందని, కుట్రలు పన్ని యాజమాన్యంతో కుమ్మక్కై ప్రతి కార్మికునికి 2లక్షలు మాత్రమే ఖాతాల్లో జమ చేసి మోసం చేశారని ఆరోపించారు. ఈ కుట్రకు కార్మిక

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-నెక్కొండ

వర్షాకాలం సీజన్లో పశువులకు సంభవించే గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు తప్పనిసరిగా రైతులు వేయించాలని నెక్కొండ పశువైద్య కేంద్రం వైద్యాధికారి మమత కోరారు. మండలంలోని దీక్షకుంట గ్రామంలో పశువులకు మంగళవారం టీకాలు వేశారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ గ్రామాల్లో పశు వైద్య కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో తప్పనిసరిగా రైతులు పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. 416 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. వైద్య సిబ్బంది మొగిలి, కుమారస్వామి, పశుమిత్ర శారదా, చిన్ని, గోపాలమిత్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరి : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి వేయించాలని పర్వతగిరి మండల పశు వైద్య అధికారి డాక్టర్ కె.రాజు తెలిపారు. మండలం లోని గోపనపల్లిలో బుధవారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పశువులకి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా గేదెలు 82, ఎద్దులు మరియు ఆవులు 124 కి టీకాలు వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జె వివో అమరావతి, గోపాల మిత్రులు లక్ష్మణ్, కుమార్, వెంకన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ కాశిబుగ్గ

పెరిగిన ధరలకు అనుగుణంగా వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు కనీస వేతనాలు అందక కుటుంబాలను పోషించు కోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకొని కార్మికులు పని చేస్తున్న కంపెనీలు కార్ఖానాల యాజమాన్యాలతో మాట్లాడి కనీస వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి ఐదేండ్లకోసారి కనీస వేతనాలు పెంచాలని కార్మిక చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అమలు కావడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అందక కుటుంబ పోషణ కోసం అప్పులు తీసుకొని వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని కార్మికులకు కనీస వేతనాలు అందే విధంగా చూడాలని యాదగిరి కోరారు. కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ నాయకులు రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, కంది రవి, పల్లెబోయిన శ్రీనివాస్, జనగం నాగరాజు, సిలివేరు సుస్మిత, ఎస్ కే పాషా, రాజలింగం, ఇస్తారి, బిక్షపతి, సంపత్, ప్రేమ్, సదయ్య, ఆగయ్య, గౌస్-పాషా, డాక్టర్ రమేష్, జ్యోతి, నీలమ్మ, పాల్గొన్నారు.



ఆడపిల్లల వివక్షతపై అవగాహన పెంచాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

ఆడపిల్లల వివక్ష పై అవగాహనా పెంచాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బుధ వారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ములుగు ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాల గురించి, బలవంతపు బాల్య వివాహాలపై ఆడపిల్లల వివక్షతపై అవగాహనా పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కళేబరాలకు తరలిస్తున్న14 ఆవుల పట్టివేత

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని జంగాలపల్లి నుంచి ములుగు వైపునకు అక్రమంగా తరలిస్తుండగా 14 ఆవులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవుల రవణా నేరమని అన్నారు. గోవులను రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి రాకేష్‌రెడ్డి, దేవిరెడ్డి ఇంద్ర సేనారెడ్డి, కల్లెపు ప్రవీణ్, తుమ్మ అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన సామంతుల ఎల్లయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జున్ను కనకయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య నాయకులు శ్రీను,సంపత్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 18న కేజీకేఎస్ రాష్ట్ర సదస్సు

కరపత్రం ఆవిష్కరణ చేసిన
కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-ములుగు

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించేందుకు ఈ సదస్సు కల్లు గీత కార్మిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్‌గౌడ్, జిల్లా నాయకులు కూనూరు అశోక్‌గౌడ్, బోడిగే బిక్షపతిగౌడ్‌లు పాల్గొన్నారు.



18న గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవం

ఎల్లమ్మ ఆలయంలో కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-తాడ్వాయి

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 18న జరిగే "తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం" 67వ వార్షికోత్సవాన్ని గీతా కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీ కేఎస్) ములుగు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులి నరసయ్యగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కాటాపూర్ తాటి వనంలో గల ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో కల్లుగీత కార్మికులతో కలిసి తెలంగాణ కలుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులి నరసయ్యగౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్, ఐఏఎస్‌లు, గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గడ్డం శ్రీధర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్యగౌడ్, గీత కార్మిక నాయకులు గండు సదయ్య, పాలకుర్తి బాబు, బెల్లంకొండ నరేష్, పాలకుర్తి ఉపేందర్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సామజిక ఆర్థిక ముఖ చిత్రం-2024 పుస్తకాన్ని ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కొరకు ప్రణాళికా శాఖ రూపొందించిన "తెలంగాణ సామజిక ఆర్థిక ముఖ చిత్రం-2024" పుస్తకాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్లో ఆవిష్క రించినారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందు పరిచినట్లు పేర్కొ న్నారు.



వ్యవ సాయం, ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా స్యూటికల్స్‌తో సహ విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్ర వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియచేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ఆర్థికవృద్ధి, ఉపాధి అవకాశాలను తెలియజేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి యం.ప్రకాష్, డిపిఆర్‌ఓ, రఫిక్, డిప్యూటీ ఎస్ఓ. యూ లక్ష్మి నారాయణ, డి.సాంబయ్య పాల్గొన్నారు.

లక్నవరంను సందర్శించిన ఎఫ్‌బీఓ ట్రైనీ బ్యాచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

శిక్షణ కాలంలో భాగంగా తెలంగాణ ఫారెస్ట్ అకాడమీకి చెందిన 35వ ఎఫ్‌బిఓ ట్రైనీ బ్యాచ్ బ్యాచ్‌కి సంబంధించిన 33మంది ఎఫ్‌బీఓలు బుధవారం లక్నవరం ప్రాంతాన్ని సందర్శించారు. శిక్షణలో భాగంగా ఎనిమిది కిలోమీటర్లు టేకింగ్, క్యాంపింగ్ సైట్, స్లూస్ పాయింట్ (తూముల ప్రాంతం) లో పర్యటించారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకో పార్క్‌లో



కొత్తరకం చెట్లను పార్కు నిర్వహణ తీరును ఈ ప్రాంతంలో కనిపిస్తున్న కొత్త మొక్కలైన తెల్లపూనికి, నీటి కానుగా మొక్కల గురించి స్థానిక ఎఫ్‌ఆర్‌ఓ జే మాధవిశీతల్ క్లుప్తంగా వివరించారు. వీరితో దూలపల్లి ఎఫ్‌బీఓ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎం వంశీకృష్ణ, రేంజ్ సిబ్బంది ఎఫ్‌ఎస్ఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎఫ్‌బిఓ దీప్‌లాల్ పార్కు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా మాజీ వైస్ ఎంపీపీ స్వప్న-లక్ష్మారెడ్డి కూతురు పెళ్లి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామం కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మాజీ వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ సూదిరెడ్డి లక్ష్మారెడ్డి కూతురు వివాహం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి పలు రాజకీయ పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా మాజీ



జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి మండల మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, పాటు పలు రాజకీయ పార్టీల మండల అధ్యక్ష కార్యదర్శులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు. అందరి ఆశీర్వాదాల మధ్య అంగరంగ వైభవంగా వివాహం జరిగింది.

ఈ నెల 20న జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

నవతెలంగాణ- ములుగు

ఈ నెల 20వ తేదీ ములుగు జిల్లా కేంద్రంలో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తు న్నట్లు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న తెలి పారు. బుధవారం జంపన్న మీడియాతో మాట్లా డుతూ ట్రస్ట్‌కు ఎలాంటి ఫండింగ్ లేకున్నా పేద ప్రజలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేసి జిల్లాలోని మహిళలకు వృద్ధులకుఉచితంగా కంటి ఆపరేషన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 20వ



తేదీన ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని, కంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లందరికీ సమాచారం అందించాలని కోరారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా నరేందర్

నవతెలంగాణ-మంగపేట

ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా మండలంలోని నర్సింహాసాగర్‌కు చెందిన మురుకుట్ల నరేందర్‌ను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ ఆద్వర్యంలో పని చేసే ఐదుగురు కమిటీ



సభ్యులలో మండలానికి చెందిన నరేందర్‌కు చోటు దక్కడం పట్ల మండల యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నరేందర్ ప్రస్తుతం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు.

యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18సంవత్సరాల నుండి 29సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందించాలి : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి

వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించేందుకు షాపింగ్ మాల్ యజమానులు కషి చేయాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో గల వనమాల షాపింగ్ మాల్ లో దసరా పండుగ సందర్భంగా వినియోగదారులను ప్రోత్సహించేందుకు లక్కీ డ్రా బహుమతులను అందిస్తామని ప్రకటించడంతో వినియోగదారులకు వస్త్రాలపై అందించిన లక్కీ డ్రా కూపన్లను బుధవారం పాలకుర్తి ఎస్సై మోడెం సాయి ప్రసన్న కుమార్, వనమాల షాపింగ్ మాల్ యాజమాన్యం వనమాల సతీష్, వనమాల ఆంజనేయులు తో కలిసి సిఐ మహేందర్ రెడ్డి లక్కీ డ్రా కూపన్ల ద్వారా వినియోగదారులను ఎంపిక చేశారు. మొదటి బహుమతి 250 గ్రాముల వెండి నుంచి చింతల ఏలేంద్ర, రెండవ బహుమతి ఫ్రిడ్జ్ రుద్రరాజు ఊర్మిళ, మూడవ బహుమతి ఎల్ఈడి టీవీని లాకావత్ సునీతలు డ్రాలో ఎంపిక కావడంతో షాపింగ్ మాల్ యాజమాన్యం బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు షాపింగ్ మాల్స్ కు అధికంగా కొనుగోళ్లకు వస్తారని, నాణ్యమైన వస్త్రాలను అందించేందుకు యాజమాన్యం దష్టి పెట్టాలని సూచించారు. వస్త్రాలను కొనుగోలు చేసేందుకు వినియోగదారులను ప్రోత్సహించేందుకు లక్కీ డ్రా పద్ధతిలో బహుమతులను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మి రాంబాబు, పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సినీఫక్కీలో రూ. 3.10లక్షల అపహరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో బుధవారం సినీ ఫక్కీలో చోరీ జరిగింది. జాఫర్ ఘడ్ మండలం తిమ్మంపేటకు చెందిన మంద రాజు రూ 3.10 లక్షలు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బాధితుడు రాజు విలేకరులతో మాట్లాడారు. తనకు బ్యాంకు ఆఫ్ బరోడాలో క్రాప్ లోన్ రూ. 1.10లక్షలు, యూనియన్ బ్యాంకులో బంగారం కుదువపెట్టి మరో రూ.2లక్షల నగదు జేబులో పట్టవని, తన బైక్ ట్యాంకు కవరులో పెట్టుకుని ఇంటికి బయలుదేరానని చెప్పారు. ఈక్రమంలో ఒక బుక్ స్టాల్ వద్ద ఆగి, తన కూతురికి నోటు పుస్తకాలు తీసుకునేందుకు వెళ్లానని, తిరిగి వచ్చి చూసే సరికి కవరులోని నగదు మాయమయ్యిందని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి డబ్బుల కవరుని చేతిలో పట్టుకుని స్కూటీపై పారిపోయినట్టుగా గమనించానని తెలిపారు. దీంతో వెంటనే బాధితుడు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి సీఐ రాజు చేరుకుని స్థానికులను, దగ్గర్లోని దుకాణాల్లో గల సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా వివరాలు సేకరించామని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.

విద్యుత్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయంతో పాటు గృహ అవసరాల కోసం నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డి ఈ రాంబాబు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల 133 కెవి సబ్ స్టేషన్ ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అర్బన్ ఏఈ, పాలకుర్తి సెక్షన్ ఇన్చార్జి ఏ డి ఈ ఆవిరేని రణధీర్ రావు, పాలకుర్తి రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, కొడకండ్ల ఏఈ రాములు, సబ్ ఇంజనీర్లు మన్విత, రాకేష్, రాంబాబు, లైన్ ఇన్స్పెక్టర్లు అల్వాల మహేందర్ రెడ్డి, రంజిత్, లైన్మెన్లు రాజలింగం, వెంకన్న, రమేష్, బాలాజీ లతోపాటు సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని విసునూరు గ్రామానికి చెందిన వెన్నమనేని వివేకానంద రావు చెందిన సుమారు 60 వేల విలువ చేసే పాడి గేదె బుధవారం విద్యుత్ అఘాదానికి గురై మతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. వివేకానంద రావు వ్యవసాయ బావి వద్ద పాడి గేదె మేతకు వెళ్లగా సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మతి చెందిందని తెలిపారు. ప్రమాదాలకు నిలయంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించి, పాడి గేదె రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.

విద్య కాషాయకరణను వ్యతిరేకించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య కాషాయకరణను వ్యతిరేకించేందుకు మేధావులు విద్యార్థిని విద్యార్థులు ముందుకు రావాలని విద్యా పరిరక్ష కమిటీ మండల బాధ్యతలు చితడురాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విద్య ను పరిరక్షించాలని కోరుతూ ఈనెల 20న జనగామలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవన్‌లో ఎంఈఓ పోతుగంటి నర్సయ్య తోకలిసివిద్యపరిరక్షణ సమితి బాధ్యతలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి వెంకటనరసయ్య, ఎండి.షరీఫ్, ఎం.శ్రీనివాస్, ఎస్.శేషగిరిరావు, కమలాకర్ రెడ్డి, బి.సూర్యప్రకాష్, ఎస్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు మృతికి సీఐ నివాళి

నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎండి గౌస్ పాషా ఉదయం ఏడు గంటల సమయంలో గుండెపోటు కు గురై మతి చెందగా బుధవారం పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి కొడకండ్ల ఎస్ఐ రాజు ఆయన భౌతిక గాయం పై పుష్పగుచ్చ ఉంచి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆయన కుటుంబానికి అన్ని రకాలుగా పోలీస్ సేవలు ఉంటాయన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీల మండల నాయకులు తో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆయన దేహం పై పుష్పగుచ్చాలు ఉంచి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని బుధవారం మండలంలోని శాతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనిరబోయిన కృష్ణమూర్తి ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు భువనగిరి శివారులో గల స్వర్ణ గిరి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేను చేసిన అభివృద్ధి అబద్ధమైతే రాజకీయాలనుండి తప్పుకుంటా

సీఎం రేవంత్, కడియం ఇద్దరూ తోడు దొంగలే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కడియం సాగునీరిచ్చిందని ఎక్కడా లేదని, 15ఏండ్లు కేబినెట్ హోదా అధికారంలో ఉండి నువ్వేం చేసినవ్..కడియం.. ఘనపురానికి.. నీ మార్కు ఏది..? గ్లోబెల్స్ ప్రచారం, అవకాశవాద రాజకీయాలు చేస్తూ, నైతిక విలువల ను గాలికొదిలి, రాజ్యాంగానికి తిలోదకాలిచ్చి, సిగ్గు లేకుండా, స్టే కావాలని డివిజన్ బెంచీకి వెళ్లిన జిత్తులమారి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంటూ.. తాను 15ఏళ్లలో నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిలో ఏఒక్కటి అబద్ధమని తేల్చినా..రాజకీయాలనుండి తప్పుకుంటానని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సవాల్ చేశారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ చిల్పూర్ మండలం లింగంపల్లి-మల్కాపూర్ రిజర్వాయర్ రాకుండా చేసిన దుర్మార్గుడు కడియం శ్రీహరి అన్నారు. ఘన్‌పూర్ రెండుసార్లు మున్సిపాలిటీ అయ్యే పరిస్థితి, వంద పడకల ఆసుపత్రి మంజూరు, టెక్స్ టైల్ పార్కు ఆటంకం కలిగించిన అభివృద్ధి నిరోధకుడని ఆరోపించారు. డిగ్రీ కళాశాల కోసం కేసీఆర్ మాట్లాడనివ్వలేదని ప్రగల్భాలు పలుకుతున్న కడియం, అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రిగా ఉండి ఏం చేసావని అన్నారు. కేబినెట్ హోదా 15ఏండ్లలో కేవలం మూడు రెసిడెన్షియల్ పాఠశాలలు తప్ప, ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తాను తెచ్చిన పనులు 18విద్యాలయాలు, కాలేజీ విద్యా సంస్థ తెచ్చిన స్థానిక నాయకుడిగా తనదేనన్నారు. కడియంకు నియోజకవర్గంలో ప్రజలిచ్చిన తీర్పు నామమాత్రంగానే ఉందని, రాజకీయ స్వలాభం కోసమే కడియం పనిచేసారే తప్ప మరొకటి కాదని అన్నారు. గులాబీ శ్రేణులు ఏండ్లుగా శ్రమించి, కేసీఆర్ మాటకు విలువనిచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, తిన్నింటి వాసాలు లెక్క పెట్టినట్లుగా, ఆయనకు, ఆయన కూతురుకు టిక్కెట్టు ఇస్తే, పార్టీ ఫండ్ తీసు కుని ఎలా పార్టీ మారాలనే మనసెలా వచ్చిందని, ఆయనిచ్చిన పదవులు అనుభవించి, ఇటీవల కేసీఆర్‌ను తులనాడుతూన్నారని మండిపడ్డారు. నైతిక విలువలను గూర్చి మాట్లాడే హక్కు కడియంకు లేదని,

మొదలు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేస్తే గనుక కాంగ్రెస్ పార్టీ శ్రేణులే ఓడించేందుకు కాసుకొని ఉన్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాహిత పాలన చేయాలని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డి, కడియం తోడుదొంగలుగా వర్ణించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పేరిట నాటకమాడుతూ మని వస్తున్నారని, రాష్ట్రంలో రూ. 150కోట్ల రెసిడెన్షియల్ పాఠశాల అద్దె బకాయిలు ముందుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నాణ్యమైన విద్యను అందించాలని మెస్ చార్జీలు పెంచాలని, అద్దె బకాయిలు చెల్లించాలని అన్నారు.

ప్రస్తుతమున్న ఎస్సీ, మైనార్టీ, జ్యోతిబా పూలే, ఐటీడీఏ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉంటాయా..తీసేస్తారా.. ఏర్పాటుకు ముందే చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పదినెలలు సమయమిచ్చామని అధినేత కేసీఆర్ ప్రజాజీవితంలోకి రాబోతున్నారని, ఎక్కడిక్కడ ప్రజాపాలనను ఎండగట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని వస్తున్నారని తెలిపారు. ఆరు గారెంటీలను అటకెక్కించారని దుయ్యబట్టారు. రైతురుణమాఫీ 40శాతం ఇవ్వలేదని అన్నారు. తక్షణమే రైతు భరోసా, పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ విడుదలచేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేసీఆర్ సారథ్యంలో ప్రజాక్షేత్రంలో అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు మారపాక రవి, ఎర్రోల్ల కుమార్ గౌడ్, సరిత, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, రంగు హరీష్, గొడుగు సంజీవ, మునిగెల రాజు, గణేష్, ప్రసాద్, మల్లేష్, మహేష్, హీరా సింగ్, నియోజక వర్గంలో అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సన్న, దొడ్డు ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు, దొడ్డువడ్లు వేరు, వేరుగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో దివ్యజ్యోతి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానాకాలం పండించిన వరిధాన్యం గ్రేడ్ - ఏ ధాన్యానికి రూ.2320లు సాధారణ రకానికి రూ.2300 మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తుందన్నారు. సన్నధాన్యానికి మరో రూ. 500 బోనస్ ఇస్తున్నదని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తిగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు సేకరణ జరగాలన్నారు. రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకొని రావాలని అన్నారు. ధాన్యం కొనుగోలు జరిపిన మూడు రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బుల చెల్లింపు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు

కొనుగోలులో నిర్లక్ష్యం తగదు : అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేరువేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మూమెంట్ ప్లాన్ రిజిస్టర్లను, సన్న దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. కొనుగోలు సెంటర్లలో రైతులకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి ధాన్యం బస్తాలపై నెంబరు ఉండాలని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. దొడ్డు, సన్న రకాల కొనుగోలులో వ్యవసాయ శాఖ అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఈ వానాకాలం పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంతో విజయవంతం చేయాలని, కొనుగోలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏ కేంద్రంలోనైనా సన్నాలకు రూ.500 బోనస్ లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ సంచులు, ధాన్యం కొనుగోలు ఆన్లైన్ నమోదు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా ప్యాడీ క్లీనర్లు, వెయింగ్ మిషన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ఏవైనా సమస్యలు తలెత్తినా, సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఏదేమైనా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, డైరెక్టర్లు, జిల్లా పౌర సరఫరా అధికారి సరస్వతి, జిల్లా మేనేజర్ హతిరామ్, డీఆర్డీఓ ఎన్. వసంత, ఏపీఎం కుమారస్వామి, సీసీలు రజిత ఉమారాణి, యాదగిరి, యాకయ్య, వీఓఏలు కవిత, సరితాజ్ వసంత స్వరూప, దివ్యజ్యోతి మహిళా సంఘం ప్రతినిధులు చిక్కుడు అనిత, సంధ్య, భాగ్యలక్ష్మి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి

నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ స్వాగతం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ-2024లో ఎంపిక కాబడి వివిధ పాఠశాలల్లో జైనింగ్ కాబోతున్న నూతన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు బుధవారం పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా శాఖ స్వాగతాభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్‌లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైనదని, ఎంతో కష్టపడి ఈఉపాధ్యాయ వత్తి లోకి వచ్చిన మనం భావి సమాజ నిర్మాణానికి అవసరమయ్యే ఉత్తమమైన మానవ వనరులను తయారు చేసే బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడికి ప్రతి ఉపాధ్యాయురాలుకి అండగా పీఆర్‌టీయూ తెలంగాణ నిలుస్తుందని, హక్కుల కోసం పోరాటం చేస్తూనే విద్యాభివృద్ధికి మన సంఘం పాటుపడుతుందని వారికి తెలియజేస్తూ స్వాగతాభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకరయ్య చేతుల మీదుగా నూతనంగా ఎంపిక కాబడ్డ ఉపాధ్యాయులకు గుర్తింపు పత్రాలను అందజేశారు. దేశ భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని అలాంటి వృత్తిని చేపట్టిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని, విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జిల్లా ఉపాధ్యక్షులు బండారి కుమారస్వామి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అంజుమ్ సిద్ధిక, గెజిటెడ్ హెచ్‌ఎం ప్రకాష్ బాబు, తిరుపతి రెడ్డి, నూతన ఉపాధ్యాయులు రజిత ,ప్రియాంక, నస్రీన్, అంజలి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు
ఇద్దరికీ జైలు శిక్ష ..
ఎస్సై సుధాకర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపి జరిమానా విధించినట్లు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు. బొల్లి లక్ష్మయ్య (40) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ, కుమ్మరి ఎల్లయ్య (57) కృష్ణ కాలనికి చెందినవారని, మద్యం సేవించి వాహనం నడిపినందుకు వారిద్దరిపై రెండు రోజులు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి కోర్టు జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవుతారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో.. ఇద్దరికీ జైలు శిక్ష



నవతెలంగాణ-మల్హర్ రావు.

మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికిన ఇద్దరు వ్యక్తులను కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జిల్లా కోర్టులో హాజరుపరుచగా భూపాలపల్లి జడ్జీ రాంచందర్‌రా రావు రూ.వెయ్యి జరిమానా, రెండు రోజులు జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ కి విరుద్ధంగా తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది
పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. బుధవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయితీ పరిదిలోగల గాదంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దాసరి రాజయ్య కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించి, అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బండారి నర్సింగరావు, రాఘవాచారి, ఆకుల శ్రీనివాస్, మహేష్‌లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన సొల్లేటి రాములు, గీస హరీష్ లు ఆదివారం చలివాగులో మునిగి మృతి చెందగా సొల్లేటి రాములు కుటుంబానికి రూ.3 వేలు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం బండపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన రాగిడి మలారెడ్డి కుటుంబ సభ్యులనుపరామర్శించి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో సట్ల రవిగౌడ్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఓరుగంటి సుధాకర్‌గౌడ్, వనమా రామచంద్రు, బిలకండి ఉపేందర్‌రావు, పున్నం చంద్రయ్య, మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, మేకల రాజు, వాసాల రవి పెండ్యాల లింగారెడ్డి, తుమ్మేటి దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఏజెన్సీ చట్టాలకు లోబడి మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఏర్పాటు చేయాలి



తుడుం దెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మెమోరాండం అందజేత

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నిర్వహించిన అత్యవసర ఆదివాసీ ప్రజా సంఘాల మండల పెసా అధ్యక్షులు, మొబలైజర్స్ పాల్గొన్న సమావేశంలో అధ్యక్షులు పూనెం సందీప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని 5 వ షెడ్యూల్డ్ ప్రాంతం అయన ఏజెన్సీ లో 1/59, 1/70,పెసా, ఆర్ఓఎఫ్ఆర్ చట్టాలకు లోబడి మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కమిటీలు ఆదివాసీ గిరిజనుల ద్వారానే ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాలని తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుందని, . భారత రాజ్యాంగం లోని 5 వ షెడ్యూల్ ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కమిటీలు గిరిజనేతరుల ద్వారా నియమించాలని ప్రయత్నం చేస్తే కమిటి నిర్మాణాలను అడ్డుకుంటామని తుడుందెబ్బ హెచ్చరిస్తుందన్నారు. . పెసా గ్రామ సభల తీర్మాణాలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పెసా గ్రామ సభలకే హక్కు ఉంటుందని, . లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, కీలక పాత్ర పెసా గ్రామ సభలకు, గ్రామ సభ తీర్మానం ద్వారా నిరుపేద ఆదివాసీలను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా పని చేయడం సరైన పద్ధతి కాదని తెలియ జేశారు. అనంతరం తహసీల్దార్ మెమోరాండం అందజేశారు. ఈకార్యక్రమంలో కుంజ నర్సింగరావు, ఆదివాసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్, ఈసం వెంకన్న, పుల్సం భాస్కర్, సిద్దబోయిన, ఉపేందర్, వజ్జ రాముర్తి, వజ్జ రామయ్య, గట్టి సత్యనారాయణ , తుర్స కృష్ణ, కల్తీ లింగ స్వామి, జోగ సుదీర్, వట్టం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేసేంత వరకు ఉద్యమం ఆగదు..

విద్యార్థుల భారీ ర్యాలీ.. ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ధర్నా..
ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేత..



నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేసేంతవరకు ఉద్యమం ఆగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, కో-కన్వీనర్ పట్ల మధు, గుగులోతు సూర్య ప్రకాష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భోనగిరి మధు, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పృథ్వీ, పైండ్ల యాకన్నలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్‌డీవో కార్యాలయంలో ధర్నా ముట్టడి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో అలివేలుకి అందజేశారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపించి స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నలంద కలశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న, శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్, హర్ష కాలేజ్ యాజమన్యాలు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల నేతలు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, వికాస్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మహేష్, విజయ్, చరణ్, అరుణ్ , విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన సంఘాలు

18 టీచర్లకు 33 మంది ఉపాధ్యాయుల ప్రచారం

నవతెలంగాణ- మరిపెడ

డీఎస్సీ-2024 ద్వారా నియమితులై మరిపెడ మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ, టీఎస్ యూటీఎఫ్, ఏపీటీఎఫ్ మరిపెడ మండల శాఖలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట టెంటు వేసి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. నూతనంగా మరిపెడ మండలానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 18 మంది, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు-7గురు నియమితులు కాగా వారంతా రిపోర్ట్ చేయడానికి ఎంఆర్సీ భవనం వద్దకు చేరుకున్నారు. మరిపెడ మండల శాఖ పక్షాన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వారికి కావాల్సిన జాయినింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి వారికి ఇష్టమైన సంఘంలో చేర్పించడానికి ఉపాధ్యాయ సంఘాలు పోటీపడ్డాయి, ఇదిలా ఉండగా 18 మంది ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయటానికి రాగా, వారికోసం పాఠశాలను వదిలేసి పలు సంఘాలు ప్రచారంలో పాల్గొన్నట్లు చర్చ జరుగుతుంది. కొన్ని సంఘాలకు ఇద్దరు ముగ్గురు టీచర్లు హాజరు కాగా, మరొక సంఘానికి అయితే 25 మంది ఉపాధ్యాయులు తమ పాఠశాలను వదిలేసి ఎమ్మార్సీ భవనం వద్ద హెల్పింగ్ డెస్క్ పేరుతో గుంపు వేసుకొని ఉండడం చర్చనీయంగా మారింది. ఎంఆర్సీ, సీఆర్‌పీలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ అట్లాగే కంప్యూటర్ ఆపరేటర్ ఉండగా వారి సేవలను వినియోగించుకోకుండా ఉపాధ్యాయులే పాఠశాలను వదిలి జాయినింగ్ ఆర్డర్స్ అందిస్తున్నారు. అంత మంది ఉపాధ్యాయులు పాఠశాలను వదిలి ఉండగా మండల విద్యాశాఖాధికారి అధికారి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.

కాటారంలో హైడ్రా తరహా వ్యవస్థను వర్తింపజేయాలి
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు
మంథని చిరంజీవి మాదిగ

నవతెలంగాణ మల్హర్ రావు/కాటారం.



కాటారం మండలంలో హైదరాబాద్ తరహా హైడ్రాను వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంథని చిరంజీవి మాదిగ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాటారం మండల కేంద్రంలో ఎర్ర కుంట, తిమ్మన్న కుంట తదితర చెరువుల సైతం ఆక్రమించుకొని అక్రమ కట్టడాలను పూనుకున్న వారిపై హైడ్రా మాదిరిగా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కాటారంలో యథేచ్ఛగా చెరువులు, కాలువల కబ్జాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అన్నారం గ్రామంలో బుధవారం సాయంత్రం7 మాదరి శ్రీనివాస్ అప్పుల బాధలు తాళలేక తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. అతనికి భార్య రాజేశ్వరి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మాధరి శ్రీనివాస్ వ్యవసాయంలో నష్టం వలన రూ.4 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

వృద్ధుడిని రక్షించిన పోలీసులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పొత్తుకపల్లి మండలం గుంపుల గ్రామానికి చెందిన బండారి ఓదెలు అనే వృద్ధుడు ఆత్మాహత్యయత్నానికి ప్రయత్నించగా పోలీసులు రక్షించి కుటుంబసభ్యులకు అందజేశారు.. వివరాల్లోకి వెళితే.. ఓదేలు అనే వృద్ధుడు తన భార్య 15 రోజుల క్రితం చనిపోయింది. భార్య చనిపోయిన మనస్థాపంతో చనిపోవడానికి కాళేశ్వరం గోదావరికి రాగా స్థానికులు గుర్తించి కాళేశ్వరం ఎస్సై చక్రపాణికి తెలుపగా వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి ఎస్సై ఇట్టి వృద్ధుని రక్షించి వారి బంధువులకు సమాచారం తెలిపి అప్పగించారు.





ఆస్పత్రులు స్కానింగ్ సెంటర్ల తనిఖీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని ఆస్పత్రులలో మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డితో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నెం చిరునామా, మొబైల్ నెంబర్, ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డులు సక్రమంగా ఉండాలని ప్రతి నెల 5 వ తేదీ లోపల జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయానికి ఖచ్చితంగా పంపించాలన్నారు. ఎట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటీపీ నియమాలకు వ్యతిరేకంగా అబార్షన్‌లు చేయకూడదని, సాధారణ ప్రసవాల రేటు పెంచాలన్నారు. ఆస్పత్రులోల పిల్లల మరణాలు, మాత మరణాలు సంభవించినట్లయితే వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వారికి సాదారణ ప్రసవం గూర్చి ముందు నుంచే సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్‌మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజులు పాల్గొన్నారు.

పుట్ట బంతిని నరేష్‌కు నాయకుల పరామర్శ..



నవతెలంగాణ- మరిపెడ

గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన పుట్టబత్తిని నరేష్ తండ్రి పుట్టబత్తిని ప్రభాకర్ (70) కుటుంబ సభ్యులను మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు పరామర్శించారు. బుధవారం మున్సిపాలిటీ పట్టణంలోని వారి ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. వారి వెంట 7వ వార్డు కౌన్సిలర్ పూరుకొండ శ్రీనివాస్, మాసబత్తిని సతీష్, యాకయ్య , తదితరులు ఉన్నారు.



విలీన సదస్సును జయప్రదం చేయాలి
అక్టోబర్ 20న చలో హైదరాబాద్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

భారతదేశంలో 14 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం కలిగి కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)కార్మిక సంఘంలో ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం విలీనం అక్టోబర్ 20న ఛలో హైదరాబాద్‌లో జయప్రదం చేయాలని ఆయూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యంలు అన్నారు. కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో వ్యవసాయ మార్కెట్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక హక్కులపై దాడి చేస్తుందని, 46 కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి బలమైన కార్మిక వర్గ పోరాటాలను తీవ్రతరం చేయడానికి 40 సంవత్సరాల ఘన విప్లవ పోరాట చరిత్ర కలిగిన ఐఎఫ్‌టీయూ టీయూసీఐలో విలీనం చేస్తున్నామన్నారు. అక్టోబర్ 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య, పీవైఎల్ జిల్లా నాయకులు జంపాల రాంప్రసాద్, ఎఐకేఎంఎస్ పెరుమాళ్ళ జానకి రాములుతో పాటు నవీన్, రమేష్, ఎ.నవీన్ రామస్వామి, వెంకటేష్, మల్లయ్య, బిచ్చు మల్లయ్య, వెంకటేశ్వర్లు, మంగమ్మ సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-కురవి

కురవి సీరోల్ మండల పరిధిలో అన్ని యాజమాన్యాల పరిధిలోని పీఎస్, యూపీఎస్‌లలో 20 మంది ఎస్‌జీటీలు, ఒక స్కూల్ అసిస్టెంట్ డీఎస్సీ ద్వారా ఎంపిక కాబడి పాఠశాలల్లో విధుల్లో కూరవి, సీరోల్ మండల విద్యాశాఖ అధికారులు వి.బాలాజీ, లచ్చిరాంలు విదుల లోకి చేర్చుకున్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్, సిరోల్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కృష్ణాకర్, లచ్చయ్య, ముత్యాల శ్రీధర్ ఇతర ఉపాధ్యాయ సంఘ భాద్యులు దైద వెంకటేశ్వర్లు, విజయ్, శివకుమార్ ఎస్.వెంకటేశ్వర్లు, వెంకటేష్, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో సూడి గేదె మృతి



నవతెలంగాణ-మరిపెడ

విద్యుదఘాతంలో సూడి గేదె మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు సారంగుల వెంకన్న ఉదయం గేదెను మేత కోసం పొలం వద్దకు తీసుకెళ్ళాడు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేతకు వెళ్లిన గేదె పత్తి చేనులో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో విద్యుత్ షాక్ గురై సూడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు. గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ఆదుకోవాలని రైతు సారంగుల వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ
క్వింటా బియ్యం అందజేత..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పల్ తండాకు చెందిన నిరుపేద ధరావత్ సోమ్లా గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి అండగా నిలిచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్, మెరుగు మధు, జున్నూరి వెంకన్న, బొల్లి సారయ్య, దొనికెల రామచంద్రు, బుర్ర ఉపేందర్, గడ్డం హరికృష్ణ, మోల్కాపూరి సురేష్, మెరుగు కరుణాకర్, సోమ్లా రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొంపెల్లి సుజాతమ్మకు ఎమ్మెల్సీ సత్యవతి పరామర్శ..

నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్లఉకల్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సత్యనారాయణ రెడ్డి సతీమణి సుజాతమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా బుధవారం తాళ్లఉకల్ గ్రామాన్ని సందర్శించి సుజాతమ్మను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. ఆమె వెంట మాజీ జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



బిజినెస్

ఎయిర్‌బస్‌లో 2500 ఉద్యోగులపై వేటు



న్యూయార్క్ : బోయింగ్ బాటలో ఎయిర్‌బస్ కూడా వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో పడింది. రక్షణ, అంతరిక్షయాన రంగంలో నెలకొన్న స్తబ్ధతతో ఆర్డర్లు పడిపోవడంతో తయారీ సంస్థలు పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్ తన రక్షణ, అంతరక్ష (స్పేస్) రంగంలోని ఉద్యోగులపై వేటు వేయనుందని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ కంపెనీ డిఫెన్స్, స్పేస్ రంగాల్లో 35,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. పెరుగుతున్న వ్యయాలను తగ్గించుకోవడానికి, రక్షణ ప్రాజెక్టుల్లో ఆలస్యం నేపథ్యంలో పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ కంపెనీ వర్గాల సమాచారం. ఇటీవల పశ్చిమ దేశాల్లో నెలకొంటున్న వరుస ఆందోళనలు అనేక వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయి. ఇందులో అంతరిక్షయానం కూడా ఒక్కటి.

ఎయిర్‌బస్‌లో అత్యధికంగా అంతరిక్ష విభాగంలోని ఉద్యోగులపై ఎక్కువ ఉద్వాసనల ప్రభావం పడనుంది. తొలగింపుల విభాగాల్లో ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ కార్యకలాపాలు కూడా ఉన్నాయని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ వార్తలపై ఎయిర్‌బస్ స్పందించడానికి నిరాకరించింది. మరోవైపు ఉద్యోగుల కోతలకు సంబంధించి యూనియన్‌లతో కూడా ఎయిర్‌బస్ చర్చలు జరుపుతోందని సమాచారం. ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ కూడా ఇటీవల సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మంది అంటే సుమారు 17 వేల మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు ప్రకటించింది. కంపెనీ తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ సీఈఓ కెల్లీ ఓర్ట్‌బెర్గ్ తెలిపారు.

రికార్డ్ స్థాయిలో తరలిపోయిన ఎఫ్ఐఐలు

- నాలుగేండ్లలోనే అత్యధికం

ముంబయి : గత నాలుగేండ్లలో ఎప్పుడూ లేని విధంగా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులను తరలించుకు పోయారు. ప్రస్తుత అక్టోబర్‌లో ఇప్పటి వరకు ప్రతీ ట్రేడింగ్ సెషన్‌లోనూ నికర తరలింపులు చోటు చేసుకున్నాయి. 2020 మార్చి తర్వాత ఇదే గరిష్టం కావడం గమనార్హం. అక్టోబర్ 14 నాటికి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు ఏకంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. కరోనా తర్వాత ఈ స్థాయిలో అమ్మకాలు చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. చైనా ప్రభుత్వం వృద్ధి కోసం పలు చర్యలను ప్రకటించడంతో ఎఫ్ఐఐలు ఆ దేశానికి తరలిపోతున్నాయి. ఆ ప్రభావం భారత మార్కెట్లపై ఎక్కువగా పడుతోంది.

సెన్సెక్స్‌కు 319 పాయింట్ల నష్టం

ఆటో, ఐటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో బుధవారం సెషన్‌లో భారత స్టాక్ మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, పలు కంపెనీల ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశకు గురి చేయడం, విదేశీ మదుపర్ల విక్రయాలు తదితర పరిణామాలు నష్టాలకు ప్రధాన కారణమయ్యాయి. ఈ నేపథ్యంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 319 పాయింట్లు కోల్పోయి 81,501కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 86 పాయింట్ల నష్టంతో 24,971 వద్ద ముగిసింది.

బరోడా బీఎన్‌పీ పరిబాస్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : బరోడా బీఎన్‌పీ పరిబాస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బరోడా బీఎన్‌పీ పరిబాస్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసింది. ఈ ఎన్ఎఫ్ఓ అక్టోబర్ 14న తెరుబడి.. 28తో ముగియనుంది. కనీస పెట్టుబడిని రూ.1,000గా నిర్ణయించింది. ఈ స్కీం రెగ్యూలర్, డైరెక్ట్ రెండు ప్లాన్ల అప్షన్స్ ఉంటాయని తెలిపింది.

ప్రీమియం యూజర్స్ అందరికి ట్రూకాలర్ బ్లూ టిక్ ధృవీకరణ

హైదరాబాద్: భారతదేశములోని ప్రీమియం యూజర్స్ అందరికి ట్రూకాలర్ బ్లూ టిక్ ధృవీకరణను ప్రారంభించింది. యూజర్స్ వారి సరైన పేర్లను ధృవీకరించుటకు ప్రభుత్వ-మద్దతు ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపిఐ) ద్వారా తమ గుర్తింపును ధృవపరచుటకు కొత్త వెరిఫైడ్ బ్యాడ్జ్ సర్వీస్ వీలుకలిగిస్తుంది. కొన్ని సంవత్సరాలుగా, వెరిఫైడ్ బ్యాడ్జ్ అనేది ట్రూకాలర్ యూజర్స్‌లో ఎంతగానో ఎదురుచూడబడుతున్న ఫీచర్స్ లో ఒకటిగా నిలిచింది. చాలామంది యూజర్స్ దీనిని పొందుటకు మరింత పారదర్శకమైన, యాక్సెసిబుల్ విధానాన్ని కోరుకుంటున్నారు. ఈ అత్యధిక డిమాండ్‌కు స్పందనగా, మరింత ఖచ్చితమైన మరియు నమ్మదగిన పరిష్కారాన్ని అందించుటకు ట్రూకాలర్ ధృవీకరణ ప్రక్రియను పునరుద్ధరించింది. కొత్త వెరిఫైడ్ బ్యాడ్జ్ ఫీచర్ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపిఐ) ద్వారా బాహ్య ధృవీకరణ వీలు కలిగిస్తుంది, తద్వారా ప్రధాన ఆర్థిక సంస్థలు నియోగించే అవే విశ్వసనీయమైన పద్ధతులను ఉపయోగించి యూజర్స్ గుర్తింపులు ప్రామాణీకరించబడతాయని నిర్ధారిస్తుంది.

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ కిచెన్, అవుట్ డోర్ డీల్స్

బెంగళూరు: పండగ సీజన్ ఆరంభమవడంతో, అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సమయంలో అందుబాటులో ఉన్న హెరీమ్, కిచెన్, అవుట్ డోర్స్ విస్తృత శ్రేణి ఉత్పత్తులతో ఇంటిని మెరుగుపరచవచ్చు. అగారో, ప్రెస్టీజ్, సెల్లో, కొహ్లర్, నీల కమల్, క్యూబో, గోద్రేజ్, బాష్, ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్లు ఉత్తేజభరితమైన డీల్స్ పొందవచ్చు. అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో విక్రేతల నుండి గొప్ప డీల్స్‌తో ఇక్కడ కొన్ని ప్రసిద్ధి చెందిన హెరీమ్, కిచెన్, అవుట్ డోర్స్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఉపకరణాలపై ఉత్తేజభరితమైన ఆఫర్లు ఉన్నాయి. ఇంటి కోసం అగారో రెజెన్సీ ఎయిర్ ఫ్రైయర్ 12లీటర్లు, బాష్ ప్రొఫెషనల్ జీడబ్ల్యూఎస్ 600 యాంగిల్ గ్రైండర్, ఇకోవాక్స్ డీబాట్ ఎన్ 20 ప్రో రోబోటిక్ వేక్యూమ్ క్లీనర్, ప్రెస్టీజ్ టఫెండ్ గ్లాస్ - టాప్ 3 బ్రాస్ బర్నర్ ఎల్ పిజి గ్యాస్ స్టవ్, సెల్లో ఎంఎఫ్ క్లిక్ లంచ్ బాక్స్ సెట్పై ఆఫర్లు ఉన్నాయి.

రణ్ బీర్ కపూర్తో కలిసి తస్వా 'బరాత్ బై తస్వా' ప్రదర్శన



హైదరాబాద్: అబ్బురపరిచే డిజైనర్ వెడ్డింగ్ వేర్ ప్రదర్శనలో భాగంగా, తస్వా బై ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రిటైల్ లిమిటెడ్, సుప్రసిద్ధ డిజైనర్ తరుణ్ తహిలియానితో కలిసి తమ ఆటమ్/వింటర్ వెడ్డింగ్ 2024 కలెక్షన్ని ఆవిష్కరిస్తూ మరపురాని ఫ్యాషన్ షో 'బరాత్ బై తస్వా'ని నిర్వహించింది. అక్టోబరు 13వ తేదీ ఆదివారం నాడు, న్యూ ఢిల్లీలోని గంభీరమైన ట్రావెన్కోర్ ప్యాలెస్లో ఈ మహోన్నత కార్యక్రమం జరిగింది. హాజరైన వారందరిపై చెరగని ముద్ర వేసింది. సాటిలేని శైలి, వైభవంతో భారతీయ వివాహాల వైభవాన్ని వేడుక జరుపుకుంటూ, ఈ షోకు అద్భుతమైన ముగింపును ఇస్తూ బాలీవుడ్ దిగ్గజం రణబీర్ కపూర్, షో స్టాపర్గా రాంప్ పై నడిచారు. సజీవమైన, శక్తివంతమైన భారతీయ వివాహ ఊరేగింపు నుండి 'బరాత్ బై తస్వా' ప్రేరణ పొందింది. ఇది వరుని పై ప్రధానంగా దృష్టి సారించే ఫ్యాషన్ షోకేస్ పునర్నిర్మించబడింది.

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024

హైదరాబాద్: భారతదేశంలో పండగ సీజన్ అనేది ఛానల్ భాగస్వాములతో సంబంధాలను శక్తివంతం చేయడానికి, ఉద్యోగులను గుర్తించడానికి, సహోద్యోగులతో వేడుక చేయడానికి వ్యాపారాల కోసం కీలకమైన సమయంగా ముద్ర వేసింది. ఈ కీలకమైన కార్పొరేట్ అవసరాన్ని పరిష్కరిస్తూ, ప్రత్యేకమైన కార్పొరేట్ గిఫ్టింగ్ స్టోర్ ను అమేజాన్ బిజినెస్ ప్రారంభించింది- ఇది భారతదేశపు ప్రముఖ బీ2బి ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశం- ఇది 8,500కి పైగా జీఎస్టీ ప్రారంభించబడిన ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది, విస్తృత శ్రేణి బహుమతుల ఆప్షన్స్ తో, మిక్సర్ గ్రైండర్లతో శక్తివంతంగా అనుగుణ్యతను కలిగి ఉంది మరియు జ్యూసర్స్ అత్యంత బహుమానపూర్వకమైన వస్తువులుగా 5.5% వృద్ధిని సాధించాయి తదుపరి కుకర్స్ వంటి ఇతర కిచెన్ వేర్ వంటివి 3% వృద్ధిని సాధించాయి.

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- రూ.650 కోట్లు చెల్లిస్తే డిగ్రీ, పీజీ కాలేజీల్లో పనిచేసే 12 లక్షల మందికి మేలు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ టీపీడీఎంఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలంటూ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రయివేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం కోరింది. కేటీఆర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ప్రభుత్వం తక్షణమే రూ.650 కోట్లు చెల్లిస్తే తమ సమస్య చాలా వరకు తీరుతుందని వారు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించటం కారణంగా కాలేజీల భవనాల అద్దె, సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం రూ.650 కోట్లు చెల్లిస్తే ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలపై ఆధారపడిన దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు వివరించారు. ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షంగా ఫీజుల విడుదల కోసం కొట్లాడతామని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వ మెడలు వంచైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించేలా ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల బకాయిలంటూ మాటలు చెప్పకుండా వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు అంతకముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తాము చెల్లించామని ఆయన గుర్తు చేశారు. తప్పకుండా ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలకు ఫీజు బకాయిలు చెల్లించే విషయంలో ప్రభుత్వాని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీడీఎంఏ నాయకులు ఎ పరమేశ్వర్, ఈ నర్సింహా యాదవ్, రామారావు, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు తెరుచుకోని ప్రయివేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ, పీజీ కాలేజీలు చేపట్టిన మూసివేత కార్యక్రమం రెండోరోజు బుధవారం కూడా కొనసాగింది. కాలేజీలు తెరుచుకోలేదు. పెండింగ్ ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. రూ.2,500 కోట్లు బకాయిలున్నాయనీ, వాటిలో తక్షణమే రూ.650 కోట్లు విడుదల చేయాలని కోరాయి.

బంద్‌కు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాల సంఘీభావం

రాష్ట్రంలోని ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు చేపట్టిన కాలేజీల బంద్‌కు తెలంగాణ ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీ యాజమాన్యాల సంఘం సంఘీభావం ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర చైర్మెన్ ఎన్ గౌతంరావు, కార్యదర్శి కె సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడం లేదని తెలిపారు.

దీంతో రాష్ట్రంలోని అన్ని ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీలు తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల ఈ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఇతర సిబ్బంది తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన స్పందించి అన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలనీ, తద్వారా విద్యాసంస్థల మనుగడను, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

ప్రభుత్వం చర్చలు జరపాలి : ఆర్ కృష్ణయ్య

మూడు రోజులుగా డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోదా?అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రశ్నించారు. కాలేజీ యాజమాన్యాలతో తక్షణమే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం వద్ద ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు నిధుల్లేవా?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏయే బిల్లులను చెల్లించిందో శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాలేజీల బంద్ వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- శంకుస్థాపనలపై ఉన్న శ్రద్ధ నష్టపరిహారం ఇప్పించడంలో లేదు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరద బాధితుల ధర్నా



ముగ్గురు మంత్రులున్నా అందని సాయం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా వరద బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలో విఫలమయ్యారని, వారికి శంకుస్థాపనలపై ఉన్న శ్రద్ధ బాధితులకు సాయం అందించడంలో లేదని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గత నెల ఒకటో తేదీన కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ఉప్పొంగడంతో వరద ముంపునకు వేలాది ఇండ్లు నీటమునిగి ప్రజలు సర్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేయడంతో నిరసనగా బుధవారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్ఎస్ ఆధ్వర్యం లో బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.16,500 సాయం ఇంకా వందల మంది బ్యాంక్ అకౌంట్‌లలో జమ కాలేదన్నారు. ఇండ్లు తీవ్రంగా దెబ్బతిన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేయడంలో వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వరద ముంపు బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, సీపీఐ జిల్లా నాయకులు నూనె శశిధర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, భూక్య శ్రీనివాసరావు, నంద్ర ప్రసాద్, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, ఎస్కే ఇమామ్, శీలం వీరబాబు, ఎస్కే అమీనా, తమ్మినేని రంగారావు, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి



వరద బాధితులందరికీ నష్ట పరిహారం అందలేదు

మంత్రి చెప్పేవన్నీ అబద్ధాలే : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-మణుగూరు

ఏడుగురు సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని, వరద బాధితులందరికీ నష్టపరిహారం అందలేదని సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మణుగూరు మండలంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం ఆర్.శ్రీను అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కనకయ్య పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాల అమలు కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం నియమిస్తుం దన్నారు. అందులో ముగ్గురు సభ్యులను స్థానిక ఎమ్మెల్యేలు సూచించే అవకాశం ఉందని తెలిపారు. ముగ్గురు సభ్యులను రాజకీయాలకతీతంగా, పారదర్శకంగా ఎమ్మెల్యేలు నియమించాలని, అలా అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వరదల్లో నష్టపోయిన కుటుంబాలందరికీ నష్టపరిహారం అందలేదని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి వరద బాధితులందరికీ నష్టపరిహారం అందించామని చెప్పడం అబద్ధమని తెలిపారు. పగిడేరు, శాంతినగర్, గాంధీ నగర్, సుందరయ్య నగర్, ఆదర్శనగర్, అశోక్ నగర్ గ్రామాల్లో నష్టపరిహారం అందనివారు రోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు సరైన సమాధానం చెప్పలేక ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. రెండో విడత లిస్టులో పేరు ఉన్న వారికి కూడా బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు పడలేదని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొడిశాల రాములు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, తోట పద్మ, అల్లే సుధాకర్, బొల్లం రాజు, ఆర్.శ్రీను, గిరిజన సంఘం మండల అధ్యక్షులు కోంద్రు గౌరీ, సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్‌లో చిరు వ్యాపారాల కోసం ఏఐ ఆధారిత సమ్భవ్ హ్యాకథాన్ ప్రారంభం

హైదరాబాద్ : ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాల (ఎస్ఎంబిలు) కోసం నెక్స్ట్-జెన్ టెక్, ఏఐ - శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి దేశవ్యాప్తంగా అమెజాన్ సమ్భవ్ హ్యాకథాన్ 2024ని ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంస్థ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్-అప్‌లో భాగంగా ఉంది, భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీనికోసం స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) - ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ (ఎన్ఐఫియెంట్రేసి)తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. విద్యార్థులు, వ్యవస్థాపకులు, అట్టడుగు స్థాయి ఆవిష్కర్తలు, సర్వీస్ ప్రొవైడర్లు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎంబిలు, విస్తృత ఇకామర్స్ ఎకోసిస్టమ్‌తో సహా 18 ఏళ్లు పైబడిన భారతీయ పౌరులందరికీ ఈ పోటీ తెరిచి ఉంది. ఈ హ్యాకథాన్ ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలోని కీలక సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం యొక్క ఆవిష్కరణ స్ఫూర్తిని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ హ్యాకథాన్ మీకు ఇ-కామర్స్‌లో అర్థవంతమైన మార్పును అందించే అవకాశాన్ని అందిస్తుంది.

రూ.10 నాణెంపై చైతన్య క్యాంపెయిన్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడి

హైదరాబాద్ : రూ.10 నాణేలను అంగీకరించడంపై తెలంగాణ వ్యాప్తంగా ప్రజా చైతన్య క్యాంపెయిన్‌ను నిర్వహించినట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. రాష్ట్రంలోని తమ 430 శాఖలు, 542 బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పీఏసీ) ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. ఈ నాణెం చెల్లిబాటుపై ఉన్న అపోహలను తొలగించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపింది. ఈ క్యాంపెయిన్‌కు ఆర్‌బీఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారం అందించిందని పేర్కొంది.

బంధన్ ఎంఎఫ్ నుంచి రెండు కొత్త ఫండ్స్

ముంబయి : బంధన్ మ్యూచువల్ ఫండ్స్ కొత్తగా రెండు ఫండ్స్‌ను ఆవిష్కరించింది. ఇవి 2024 అక్టోబర్ 14న ప్రారంభం కాగా... 24న ముగియనున్నట్లు తెలిపింది. బంధన్ నిఫ్టీ 500 వాల్యూ 50 ఇండెక్స్ ఫండ్, బంధన్ నిఫ్టీ 500 మోమెంటం 50 ఇండెక్స్ ఫండ్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. వీటిల్లో ఇన్వెస్టర్లు కనీసం రూ.1000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని తెలిపింది. కేటాయింపుల తర్వాత ఒక వేళ 15 రోజుల్లో వెనక్కి తీసుకుంటే 0.25 శాతం ఎగ్జిట్ ఛార్జ్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

ఎబిక్స్‌క్యాష్‌కు రూ.25 కోట్ల కాంట్రాక్టు

హైదరాబాద్ : ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎబిక్స్‌క్యాష్ గ్లోబల్ సర్వీసెస్ (ఈసీజీఎస్) విజయవంతంగా ఏడాదికి రూ.25 కోట్ల చొప్పున ఆర్డర్‌ను దక్కించుకున్నట్టు తెలిపింది. ఈ కాంట్రాక్టులు హెల్త్‌కేర్, ఈ-కామర్స్, అగ్రికల్చర్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, టెలికం రంగాల నుంచి పొందినట్టు పేర్కొంది. టాటా టెలి బిజినెస్ సర్వీసెస్‌ని సులభతరం చేయడంతో పాటుగా అమ్మకాలు, కస్టమర్ సర్వీసు కార్యకలాపాలను మెరుగుపర్చనున్నట్టు ఈసీజీఎస్ తెలిపింది.

పుతిన్‌కు 'న్యూ వరల్డ్ ఆర్డర్' కావాలి

జర్మనీ గూఢచార అధిపతి



మాస్కో అంతిమ లక్ష్యం నాటోను విభజించడం, ప్రస్తుత ప్రపంచ క్రమాన్ని మార్చడం అని జర్మన్ ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (బీఎన్‌డీ) అధిపతి బ్రూనో కాహ్లా చెప్పాడు. సైనిక వ్యయం విషయంలో రష్యా నాటో దేశాలను అధిగమించిందని, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ "పశ్చిమ దేశాల సహనం స్థాయిని పరీక్షించడం కొనసాగిస్తారని, ఘర్షణను మరింత తీవ్రతరం చేస్తారని" కాహ్లా సోమవారం బుండెస్టాగ్‌లోని ఎం.పి. లతో అన్నాడు. "నాటోతో ప్రత్యక్ష సైనిక ఘర్షణ మాస్కోకు ఒక ఎంపికగా మారింది" అని అతను చెప్పాడు.


గత నెలలో, ఉక్రెయిన్‌తో నాటో ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని, మాస్కో ఇప్పటికే వీక్షిస్తున్న రష్యా లోపలికి ఉక్రెయిన్ ద్వారా అమెరికా క్షిపణులను ప్రయోగించే ముప్పుకు ప్రతిస్పందనగా రష్యా అణు సిద్ధాంతంలో మార్పులను పుతిన్ ప్రకటించాడు. రష్యా భూభాగంలోని సుదూర లక్ష్యాలపై దాడులకు విదేశీ సరఫరా చేసిన ఆయుధాలను ఉపయోగించడానికి అనుమతించమని కీవ్ పాశ్చాత్య దేశాలపై ఒత్తిడి చేయడంతో ఈ సవరణ జరిగింది.

"అమెరికాని యూరప్ నుంచి బయటకు నెట్టడం", 1990ల చివరి నాటి సరిహద్దులకు నాటోను కుదించడం రష్యా నాయకుడి అంతిమ లక్ష్యం అని కోల్ పేర్కొన్నాడు. "రష్యన్ ప్రభావ ప్రాంతాన్ని" ఏర్పరచాలని, "కొత్త ప్రపంచ క్రమాన్ని" స్థాపించాలని మాస్కో ప్రయత్నిస్తుంది. ఉక్రెయిన్‌తో అమెరికా నేతృత్వంలోని కూటమి సైనిక సహకారంతో పాటు నాటో తూర్పు వైపు విస్తరణను రష్యా సంఘర్షణకు మూల కారణాలలో ఒకటిగా పేర్కొంది.

వాషింగ్టన్ "ఏకపక్షవాదం" నుంచి విముక్తి పొందే అంతర్జాతీయ సంబంధాల బహుళ ధ్రువ ప్రపంచాన్ని మాస్కో ఇష్టపడుతుందని పుతిన్ చెప్పాడు. రష్యా దాని మిత్రదేశాలు "ఐక్యరాజ్య సమితి కీలక పాత్రతో అంతర్జాతీయ చట్టం యొక్క విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన సూత్రాల ఆధారంగా న్యాయమైన ప్రపంచ క్రమం ఏర్పడాలని కోరుతున్నాయి" అని ఆయన ఈ నెలలో కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్ (సిఐఎస్) నాయకుల సమావేశంలో అన్నాడు. "ప్రపంచ వైవిధ్యాన్ని ప్రతిబింబించే కొత్త ప్రపంచ క్రమం ఆవిర్భవిస్తోంది. ఈ ప్రక్రియ అనివార్యం, తిరుగులేనిది" అని గత శుక్రవారం తుర్క్‌మెనిస్తాన్‌లో జరిగిన అంతర్జాతీయ ఫోరమ్‌లో పుతిన్ అన్నాడు. రష్యాపై మొదట దాడి చేయకపోతే నాటో సభ్య దేశంపై రష్యా దాడి చేయదని కూడా అతను గతంలో నొక్కి చెప్పాడు.

ప్రపంచ సమాచారం

తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలు



బీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లి జి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అని లీ ప్రకటించాడు.

నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్‌కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు "సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్‌లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు, అలాగే ఉమ్మడిగా సమగ్ర ఆధిపత్యాన్ని సాధించడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ లి జి ఆ ప్రకటనలో చెప్పాడు.

"ఈ డ్రిల్ 'తైవాన్ ఇండిపెండెన్స్' దళాల వేర్పాటువాద చర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని లి నొక్కిచెప్పాడు. "దేశ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యతను కాపాడటానికి" ఈ విన్యాసాలు అవసరమని ఆయన చెప్పాడు. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం తైవాన్ చుట్టూ "25 పిఎల్ ఏ విమానాలు, 7 పిఎల్ ఏ నేవీ నౌకలు, 4 అధికారిక నౌకలు" పని చేస్తున్నాయని ప్రకటించింది. దానికి ప్రతిస్పందనగా తైవాన్ తన యుద్ధ విమానాలను, నౌకాదళ నౌకలను, క్షిపణి వ్యవస్థలను మోహరించింది.

తైవాన్ నాయకుడు లై చింగ్-తే చేసిన "తైవాన్ స్వాతంత్ర్యం" ప్రకటనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించిన కొద్ది రోజుల తర్వాత ఈ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. గురువారం నాడు లై చింగ్-తే ఒక ప్రసంగంలో బీజింగ్‌కు తైవాన్ ద్వీపంపై ఎటువంటి అధికారం లేదని, "తైవాన్‌కు ప్రాతినిధ్యం వహించే హక్కు చైనాకు లేదు" అని లై నొక్కిచెప్పాడు. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తన రాజకీయ ప్రయోజనాల కోసం తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా లై ప్రకటనలు చేశారని విమర్శించాడు. లై వేర్పాటువాద ప్రకటనలను బీజింగ్ గతంలో ఖండించింది.

1949లో చైనీస్ అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి కమ్యూనిస్టుల చేతిలో ఓడిపోయిన కోమింటాంగ్ దళాల చివరి అవశేషాలకు నిలయంగా వున్న తైవాన్ వాస్తవంగా స్వయం-పరిపాలనలో ఉంది. ప్రపంచంలో 12 దేశాలు మాత్రమే ఈ ద్వీపాన్ని సార్వభౌమ దేశంగా గుర్తించాయి. బీజింగ్ వన్-చైనా సూత్రాన్ని కొనసాగిస్తుంది. తైవాన్‌ను చైనా భూభాగంతో విడదీయరాని భాగమని చైనా పరిగణిస్తుంది. చైనా శాంతియుత ఏకీకరణను ఇష్టపడుతున్నప్పటికీ, విదేశీ సహాయంతో తైపీ స్వాతంత్ర్యం కోరితే బలాన్ని ఉపయోగించుకునే హక్కును చైనా కలిగి ఉందని పేర్కొంది.